PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd
Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna
హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 268 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 09 రూ - 03/- బుధవారం 24 సెప్టెంబర్ 2025

## గ్రూప్-1 రద్దుపై మరో అప్పీల్




## నెలల తరబడి పెండింగ్‌లో రేషన్ కమిషన్




### అంగరంగ వైభవంగా జాతీయ అవార్డుల

# ప్రదానోత్సవం

**దాదా సాహెబ్ ఫాల్కే అవార్డును అందుకున్న మోహన్‌లాల్**

**ఉత్తమ నటులుగా షారుఖ్ ఖాన్, విక్రాంత్ మస్సే, ఉత్తమ నటిగా రాణి ముఖర్జీలకు అవార్డుల ప్రదానం**




### ఆదివాసీలు ఈ దేశానికి

# మూలవాసులు



**కేంద్రం నిధులు కేటాయించాలి**

**ఆదివాసీలు ఈ దేశానికి మూలవాసులు**

**పోరాటానికి, పౌరుషానికి స్ఫూర్తి సమ్మక్క సారలమ్మ**

**ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం : మేడారం పర్యటనలో సీఎం రేవంత్‌రెడ్డి**

**అభివృద్ధి పనులపై సమీక్ష**

**ములుగు,సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** మేడారం జాతరకు జాతీయ పండుగ హౌదా కల్పించాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఈ మేరకు కేంద్రం నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఆదివాసీలు ఈ దేశానికి మూల వాసులని , సమ్మక్క సారలమ్మ జాతర పోరాటా నికి, పౌరుషానికి ప్రతీకలని చెప్పారు. మేడారం ఆలయ అభివృద్ధిలో ఖర్చుకు వెనకాడబోమ న్నారు. ఆలయాన్ని రాతి కట్టడాలతో నిర్మిస్తా మనీ, మహా జాతర నాటికి మిగతా2లో...

### ఆల్మట్టి ఎత్తుపై సుప్రీంను

# ఆశ్రయిస్తాం

**కృష్ణా,గోదావరి జలాల వాటాలో రాజీపడం**

**ఢిల్లీలో మంత్రి ఉత్తమ్ వెల్లడి**




**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** కృష్ణా జలాల వివాదంపై ఢిల్లీలో కృష్ణా ట్రిబ్యునల్ ముందు తెలంగాణ ప్రభుత్వం తమ వాదనలను వినిపిస్తోంది. ఈ సందర్భంగా తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, తమ వాదనల వివరాలను వెల్లడించారు. కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి డ్యామ్ ఎత్తును పెంచే అంశాన్ని తెలంగాణ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, ఈ విషయంలో సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలలో ఏ ప్రభుత్వం ఉన్నా తమ రాష్ట్ర వాటా విషయంలో రాజీ పడేది లేదని.. కృష్ణా, గోదావరి జలాల్లో తమ వాటా కోసం రాజీలేని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ తరపున సీనియర్ అడ్వకేట్ వైద్యనాథన్ మూడు రోజుల పాటు- వాదనలు వినిపిస్తున్నారు. కృష్ణా నది ప్రవాహం, క్యాచ్‌మెంట్ ఏరియా, జనాభా వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని తమకు 70 శాతం నీటి వాటా కేటాయించాలని కోరుతున్నామని చెప్పారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 555 టిఎంసిల నీటిని కేటాయించాలని ప్రభుత్వం డిమాండ్ చేస్తోంది. గత ప్రభుత్వం చేసుకున్న ఒప్పందా లతో తాము ఏకీభవించడం లేదని, మిగతా2లో...



### మేమంతా

# గిరిజనేతరులమే...

**మా గ్రామాలను గిరిజన గ్రామాలుగా ఎలా గుర్తిస్తారు**

**మంగపేట మండలంలోని 23 గ్రామాల ప్రజల వాదన**

**స్థానిక ఎన్నికల్లో 23 గ్రామాల్లో స్టే విధిస్తూ సుప్రీం ఆదేశం**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా మంగపేట మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలపై సుప్రీంకోర్టు స్టే విధించింది. మండల పరిధిలోని 23 గ్రామాల్లో స్థానిక ఎన్నికల నిర్వహణపై స్టే ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ గ్రామాలను గిరిజన గ్రామాలుగా పేర్కొంటూ గతంలో హైకోర్టు ప్రకటించడంపై ఆయా గ్రామాల గిరిజనేతరులు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. మంగపేట మండలంలోని 23 గ్రామాలు గిరిజన పరిధిలో లేవని 1950లో రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ అయ్యాయి. మేమంతా గిరిజనేతరులమే.. మా గ్రామాలను గిరిజన గ్రామా లుగా ఎలా గుర్తిస్తారు అంటూ మంగపేట మండలంలోని 23 గ్రామాల ప్రజల వాదించారు. దీంతో స్థానిక ఎన్నికల్లో 23 గ్రామాల్లో స్టే విధిస్తూ సుప్రీం ఆదేశం మిగతా2లో...

### కెసిఆర్ కుటుంబ జల్సాలకు

# రాష్ట్రం తాకట్టు

- లక్షల కోట్లు అప్పులు చేసి ఆగంచేసారు
- మండిపడ్డ డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క



**ఖమ్మం,సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి తెచ్చిన ఏడున్నర లక్షల కోట్ల అప్పులు ఏమయ్యాయని ప్రశ్నిస్తే.. పదేండ్లు పరిపాలించిన నాయకులు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమాలు నిలదీస్తే సమాధానంచెప్పడం లదన్నరు. ప్రత్యేక రాష్ట్రం ఇస్తే తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు వస్తాయని భావించి సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారని గుర్తుచేశారు. కేసీఆర్ కుటుంబం చేతిలో పదేండ్లు తెలంగాణ బందీ అయ్యిందన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో నెలకు 11 వేల కోట్ల వడ్డీలు కడుతున్నామని, గత పాలకులు చేసిన 26 వేల కోట్ల అప్పుకు 11.50 శాతం ఉన్న వడ్డీని 8 శాతానికి తగ్గించామని డిప్యూటీ-సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం క్యాబినెట్ పనిచేస్తున్న మిగతా2లో...

## పిసి ఘోష్ కమిషన్ నివేదికను కొట్టేయండి

**హైకోర్టులో సవాల్ చేసిన ఐఎఎస్ స్మితా సబర్వాల్**




**హైదరాబాద్,సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** సీనియర్ ఐఏఎస్ అధికారి స్మితా సభర్వాల్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. కాళేశ్వరం అంశంపై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను హైకోర్టులో ఆమె సవాల్ చేశారు. నోటీసుల జారీ, వాంగ్మూలం నమోదు చేసిన విధానాన్ని సవాల్ చేసిన ఆమె.. ఆ నివేదికను కొట్టివేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ నివేదిక ఆధారంగా తనపై తదుపరి చర్యలు చేపట్టకుండా మధ్యంతర మిగతా2లో...



### తిరుమల బ్రహ్మోత్సవాలకు

# శ్రీకారం

**శాస్త్రోక్తంగా అంకురార్పణ కార్యక్రమం**

**తిరుమల,సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** తిరుమల శ్రీవారి ఆలయంలో సాలకట్ల బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఈ నెల 24 నుంచి అక్టోబర్ 2 వరకు నిర్వహించనున్న శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు మంగళవారం సాయంత్రం శాస్త్రోక్త్రంగా అంకురార్పణ చేపట్టారు. మిగతా2లో...

## ఫుట్‌బాల్ క్రీడాకారిణి గుగులోతు సౌమ్యకు సిఎం అభినందనలు




### కెటిఆర్‌కు

# అరుదైన గౌరవం

### - తాల్ హాస్పిటల్స్ హెల్త్‌ఫెస్ట్ 2025కు ఆహ్వానం



**హైదరాబాద్,సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):**తెలంగాణ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌కు అరుదైన గౌరవం దక్కింది. అమెరికాలో జరగనున్న ప్రతిష్టాత్మక 'తాల్ హాస్పిటల్స్ హెల్త్‌ఫెస్ట్ 2025' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఆహ్వానం అందింది. ఈ ఆహ్వానాన్ని తాల్ హాస్పిటల్స్ సీఈఓ శ్రీ సాయి గుండవెల్లి హైదరాబాద్‌లో కేటీఆర్‌కు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్శిటీ- మిగతా2లో...

# ఆదివాసీలు ఈ దేశానికి మూలవాసులు

(మొదటి పేజీ తరువాయి)

పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఆదివాసీల అభివృద్ధి, సంక్షే మం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. మంగళవారం ములుగు జిల్లా ఎస్ఎస్ తాడ్వాయి మండలం మేడారంలో మధ్యాహ్నం 12.27 గంటలకు హెలికాప్టర్‌లో సీఎంతో పాటు సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి చేరుకోగా.. మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, కొండా సురేఖ, ధనసరి సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, మహబూబాబాద్, వరంగల్ ఎంపీలు పోరిక బాలరాం నాయక్, డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, ఎస్పీ శబరిష్.. పుష్ప గుచ్చాలిచ్చి ఘన స్వాగతం పలికారు. అనంతరం కమాండ్ కంట్రోల్ రూం ప్రాంగణంలో సీఎం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అక్కడ నుంచి గిరిజన కొమ్ము కోయ నృత్యంతో, గిరిజన సంప్రదాయం ప్రకారం సమ్మక్క-సారలమ్మ గద్దెల వద్దకు సీఎం చేరుకున్నారు. వనదేవతలను దర్శించుకుని, 68 కేజీల నిలువెత్తు బంగారం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణం విస్తరణ, పున:నిర్మాణం చేయనున్న పనులను సీఎం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రులు, సీనియర్ అధికారులు, పూజారులతో ఆలయ అభివృద్ధి, విస్తరణ ప్రణాళికలపై సమీక్ష నిర్వహించారు. అధికారులు రూపొందించిన మాస్టర్ ప్లాన్, విస్తరణ డిజైన్లను పూజారులు, ఆదివాసీ సంఘాలకు వివరించారు. ఈ ప్రణాళికలకు అందరూ ఏకగ్రీవంగా అంగీకరించారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు సంబంధించి



పలు అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి ఆదివాసీ సంఘాలు తీసుకువచ్చాయి. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... ఆలయ ఆవరణలోని చెట్లను సంరక్షించుకుంటూనే విస్తరణ ప్రక్రియను కొనసాగించాలని తెలిపారు. అభివృద్ధి పనులను వంద రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మహా జాతర నాటికి పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. రాతి కట్టడాలతో నిర్మాణాలు చేపట్టాలని, ప్రకృతికి దగ్గరగా ఆలయం ఉండేలా చూడాలని సూచించారు. జంపన్న వాగులో నీటి నిల్వలు ఉండేలా చెక్‌డ్యామ్‌లు నిర్మించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులకు నిధులు "గ్రీన్ ఛానల్"లో విడుదల చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, పనులను పూర్తి చేయించాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. ఆలయ అభివృద్ధిలో భాగస్వాము లైన వారి జన్మ ధన్యమవు తుందని, భక్తితో, నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. అనంతరం మేడారంలో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. మేడారం జాతర ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతర అని, ఇది తెలంగాణ ప్రజల ఆత్మీయత, భక్తి, సంప్రదాయాలకు ప్రతీక అని సీఎం తెలిపారు. సమ్మక్క, సారలమ్మల ఆశీర్వాదంతోనే ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, గతంలో తాను ఈ గద్ద నుంచే పాదయాత్ర ప్రారంభించానని గుర్తు చేసుకున్నారు. మేడారం జాతరకు జాతీయ పండుగ హౌదా కల్పించి నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కుంభమేళాకు వేల కోట్లు కేటాయిస్తున్నప్పుడు మేడారం జాతరకు ఎందుకు కేటాయించరని, దీనిపై కిషన్‌రెడ్డి ప్రధానిని ఒప్పించి నిధులు తీసుకురావాలని డిమాండ్ చేశారు. మేడారం మహా జాతరకు మళ్లీ వస్తానని.. ఈసారి జాతరను గొప్పగా చేసుకుందామని అన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. మేడారం జాతరను పునరుద్ధరించడం కోసం స్వయంగా ముఖ్యమంత్రి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం మధ్యాహ్నం 2.45 గంటలకు ముఖ్యమంత్రి హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్‌కు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు డాక్టర్ తెల్లం వెంకటరావు, బాలునాయక్, కడియం శ్రీహరి, డాక్టర్ మురళి నాయక్, రేవూరి ప్రకాశ్ రెడ్డి, నాయని రాజేందర్‌రెడ్డి, కేఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ రావు, కోరం కనకయ్య, జారె ఆదినారాయణ, పాయం వెంకటేశ్వర్లు, వెడ్మా బొజ్జు, ఎమ్మెల్సీలు పింగిలి శ్రీపాల్ రెడ్డి, బస్వరాజు సారయ్య, తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య, ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి, దేవాదాయశాఖ ప్రధాన కార్యదర్శి శైలజా రామయ్యర్, పూజారుల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జగ్గారావు, ఈవో వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నెలల తరబడి పెండింగ్‌లో రేషన్ కమిషన్

## • కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై మండిపడ్డ హరీష్ రావు

**హైదరాబాద్,సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** నెలల తరబడి రేషన్ కమిషన్ చెల్లించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్ల జీవితాలతో చెలగాటం ఆడటం దుర్మార్గం అని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు మండిపడ్డారు. పేదలకు రేషన్ బియ్యం పంపిణీ చేస్తూ, వారి ఆకలి తీర్చుతున్న రేషన్ డీలర్లకు.. కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాల తీరుతో పస్తులుండే పరిస్థితి రావడం శోచనీయం అని ఆవేదన వ్యక్తం చేశారు. రేషన్ బియ్యం పంపిణీకి సంబంధించిన కమిషన్ అందక వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు-ంటే ఈ ప్రభుత్వం మొద్దు నిద్ర నటిస్తుండటం దారుణమని అన్నారు. రేషన్ డీలర్లు మంగళవారం నగరంలోని తన నివాసంలో హరీష్‌రావును కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ,



అభయహస్తం పేరిట విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోలో రేషన్ డీలర్లకు 5 వేల గౌరవ వేతనంతో పాటు- కమిషన్ పెంపు చేస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి 22 నెలలు అవుతున్నా ఇప్పటికీ అతీగతీ లేదని, ఎన్నికల ముందు అబద్ధపు హామీలతో నమ్మించి, ఇప్పుడు నట్టేట ముంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాటలు తప్ప చేతలులేని కోతల ప్రభుత్వం ఇది అని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సచివాలయానికి రేషన్ డీలర్లను ఆహ్వానించి వారి సమస్యలను విని పరిష్కరించామని గుర్తు చేశారు. మెట్రిక్ టన్నుకు ఇచ్చే కమిషన్‌ను 900 నుంచి 1400 రూపాయలకు పెంచామని, ప్రభుత్వంపై 139 కోట్ల అదనపు భారం పడుతున్నా రేషన్ డీలర్ల సంతోషం కోసం కెసిఆర్ నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. 2014లో మెట్రిక్ టన్నుకు 200 రూపాయలుగా ఉన్న కమిషన్‌ను, 1400 రూపాయలకు పెంచామని, 17వేలకు పైగా ఉన్న రేషన్ డీలర్ల ముఖాల్లో చిరునవ్వులు నింపామని అన్నారు. కమిషన్ చెల్లించడమే కాదు, కరోనా సమయంలో సేవలందిస్తూ మరణించిన 100 మంది డీలర్ల వారసులకు కారుణ్య నియామకం కింద డీలర్‌షిప్ మంజూరు చేశామని చెప్పారు. రేషన్ డీలర్‌షిప్ వయో పరిమితిని 40 నుంచి 50 ఏళ్లకు పెంచామని అన్నారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీని సైతం అమలు చేయకుండా రేషన్ డీలర్ల పాలిట శకునిలా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. రేషన్ డీలర్లకు బతుకమ్మ, దసరా, దీపావళి పండుగల సంబురాన్ని లేకుండా చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దుర్మార్గ వైఖరిని హరీష్‌రావు తీవ్రంగా ఖండించారు. ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న కేంద్ర ప్రభుత్వ కమిషన్, రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన సెప్టెంబర్ కమిషన్‌ను వెంటనే విడుదల చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లు- 5 వేల గౌరవ వేతనం, కమిషన్ పెంపు ప్రకటించాలని హరీష్‌రావు బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు.

# గ్రూప్-1 రద్దుపై మరో అప్పీల్

## • విచారణకు స్వీకరించిన సిజె ధర్మాసనం




**హైదరాబాద్,సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో గ్రూప్-1 జనరల్ ర్యాంకింగ్ లిస్ట్, మార్కుల జాబితాను రద్దు చేస్తూ ఇటీవల వెలువడిన తీర్పుపై హైకోర్టులో మరో అప్పీల్ దాఖలైంది. గ్రూప్-1 ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్థి ఒకరు ఈ అప్పీల్ దాఖలు చేశారు. జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు గతంలో ఇచ్చిన తీర్పును కొట్టివేయాలని విజ్ఞప్తి చేశారు. దీంతో సదరు అభ్యర్థి అప్పీల్‌ను సీజే ధర్మాసనం విచారణకు స్వీకరించింది. టీజీపీఎస్సీ కూడా అప్పీల్ దాఖలు చేశారని న్యాయవాది పేర్కొనగా.. ఈ రెండు పిటిషన్లు కలిపి బుధవారం విచారిస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. గ్రూప్-1 మెయిన్ పత్రాల పునర్ మూల్యాంకనం చేయాలంటూ గతంలో సింగిల్ బెంచ్ తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. టీ-జీపీఎస్సీ విడుదల చేసిన ర్యాంకుల లిస్టు రద్దు చేసిన జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు.. ఎనిమిది నెలల్లో మెయిన్స్ పత్రాల పునర్‌మూల్యాంకనం చేయాలని టీ-జీపీఎస్సీని ఆదేశించిన విషయం తెలిసిందే. ఒకవేళ ఎనిమిది నెలల్లో పక్రియ పూర్తి చేయపోతే మెయిన్స్ మళ్లీ నిర్వహించాలని ఆదేశించారు. దీనిపై గ్రూప్-1 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఓ అభ్యర్థి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు సీజే ధర్మాసనం విచారణకు స్వీకరించింది.

# ఆల్మట్టి ఎత్తుపై సుప్రీంను ఆశ్రయిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

అందుకే ఫైల్ రీఓపెన్ చేసి మొదటి నుంచి వాదనలను వినిపిస్తున్నామని ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. అండర్ సెక్షన్ 3 రిఫరెన్స్ పై ప్రస్తుతం విచారణ జరుగుతోందని, ఫిబ్రవరి నుంచి వాదనలు కొనసాగుతున్నాయని, ప్రస్తుతం తుది వాదనలు వినిపిస్తున్నామని తెలిపారు. ఈ వాదనలపై ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ఇప్పటికే బ్రీఫింగ్ జరిగిందని, తెలంగాణకు రావాల్సిన నీటి వాటా కోసం పూర్తిస్థాయిలో పోరాడుతామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

# ఫుట్‌బాల్ క్రీడాకారిణి గుగులోతు సౌమ్యకు సిఎం అభినందనలు

**హైదరాబాద్,సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** అంతర్జాతీయ ఫుట్‌బాల్ క్రీడాకారిణి గుగులోతు సౌమ్యను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభినందించారు. ఇటీవల అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్య నుంచి ఉత్తమ క్రీడాకారిణి అవార్డును సౌమ్య అందుకున్నారు. ఆమె ఆటలో చూపిస్తున్న ప్రతిభను సిఎం ప్రశంసించారు. మంగళవారం సిఎం రేవంత్‌రెడ్డిని క్రీడాకారిణి సౌమ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి, స్పోర్ట్ అథారిటీ- చైర్మన్ శివసేనారెడ్డి, స్పోర్ట్ అథారిటీ- ఎండి సోనీ బాలాదేవి, తెలంగాణ ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు డా.మహ్మద్ అలీ రఫాత్, ప్రధాన కార్యదర్శి పాల్గుణ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా జాతీయ అవార్డుల ప్రదానోత్సవం

**న్యూఢిల్లీ,23 (పిసిడబ్ల్యూ న్యూస్):** 71వ జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. అవార్డుల విజేతలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పురస్కారాలతో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ హాజరయ్యారు, మలయాళం సూపర్ స్టార్ మోహన్‌లాల్‌కు దాదా సాహెబ్ ఫాల్కే అవార్డును అందజేశారు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము. అలాగే ఉత్తమ నటుడి అవార్డును షారూఖ్ ఖాన్ (జవాన్), విక్రాంత్ మస్సే (12th ఫెయిల్), ఉత్తమ నటి అవార్డును రాణి ముఖర్జీలకు (మిసెస్ ఛటర్జీ వర్సెస్ నార్వే) అందజేశారు. ఈ సందర్భంగా మోహన్‌లాల్ మాట్లాడుతూ "దాదా ఫాల్కే పురస్కారాన్ని నేను అందుకుంటానని నేను కలలో కూడా ఊహించలేదు. ఇదంతా మ్యాజిక్‌లా అనిపిస్తోంది. ఈ అవార్డు అందుకోవడం గౌరవంగా ఉంది. ఈ పురస్కారం నా ఒక్కడికే కాదు మలయాళ చిత్ర పరిశ్రమకు చెందుతుంది"అని అన్నారు. ఈ వేడుకలో టాలీవుడ్ నుంచి ఉత్తమ చిత్రంగా 'భగవంత్ కేసరి' ఎంపిక కాగా దర్శకుడు అనిల్ రావిపూడి, నిర్మాత సాహు గారపాటి పురస్కారాలు స్వీకరించారు. సాయి రాజేష్ (ఉత్తమ స్క్రీన్ ప్లే - బేబీ సినిమా), పివిఎస్ రోహిత్ (ఉత్తమ నేపథ్య గాయకుడు - బేబీ సినిమా), ప్రశాంత్ వర్మ (బెస్ట్ యానిమేషన్ విజువల్ ఎఫెక్ట్ - హనుమాన్ సినిమా), హర్షవర్ధన్ రామేశ్వర్ (ఉత్తమ నేపథ్య సంగీతం - యానిమల్ మూవీ), సుకృతి వేణి(ఉత్తమ బాల నటి - గాంధీ తాత చెట్టు) అవార్డులు అందుకున్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టిన బలగం సినిమాలోని 'ఊరు పల్లెటూరు' అనే పాటకు ఉత్తమ గేయ రచయితగా కాసర్ల శ్యామ్ జాతీయ అవార్డు అందుకున్నారు. హనుమాన్ సినిమాకు గాను బెస్ట్ యాక్షన్ విభాగంలో స్టంట్ కొరియోగ్రాఫర్లు నందు, పృథ్వీ జాతీయ పురస్కారాలు స్వీకరించారు. వివిధ విభాగాలలో విజేతలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అవార్డులను అందజేశారు.

# మేమంతా గిరిజనేతరులమే...

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చింది. దీనిపై 2013లో గిరిజన సంఘాలు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. నిజాం ఆర్డర్ ఆధారంగా గిరిజన గ్రామాలుగా పరిగణించాలని తీర్పు ఇచ్చింది. రాష్ట్రపతి ఉత్తర్వులను పక్కన పెట్టి.. నిజాం ఇచ్చిన ఆదేశాలను పరిగణనలోకి తీసుకోవడంపై స్థానికులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తమ గ్రామాలను గిరిజన గ్రామాలుగా పరిగణించవద్దని పిటిషన్‌లో పేర్కొన్నారు. 1950లో రాష్ట్రపతి ఇచ్చిన ఉత్తర్వుల్లో మంగపేట మండలంలో 23 గ్రామాలు లేవని గిరిజనేతరుల తరఫు న్యాయవాది విష్ణువర్ధన్ రెడ్డి కోర్టులో వాదనలు వినిపించారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతున్న వేళ స్టే ఇవ్వాలని కోరారు. దీంతో ప్రతివాదులకు నోటీసులు జారీ చేసిన జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్‌లతో కూడిన ధర్మాసనం.. హైకోర్టు ఉత్తర్వులపై స్టే విధించింది. మంగపేట పరిధిలోని 23 గ్రామాల్లో స్థానిక ఎన్నికలపైనా స్టే ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

# పిసి ఘోష్ కమిషన్ నివేదికను కొట్టేయండి

(మొదటి పేజీ తరువాయి)

ఉత్తర్వులు ఇవ్వాలని కోరినట్లు- సమాచారం. ప్రస్తుతం ఈ పిటిషన్ రిజిస్ట్రీ పరిశీలనలో ఉండగా.. పరిశీలన పూర్తయి లిస్ట్ అయిన తర్వాత విచారణకు వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ వ్యవహారంలో ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి, నీటిపారుదల శాఖ మాజీ ముఖ్య కార్యదర్శి ఎస్కే జోషి హైకోర్టును ఆశ్రయించగా ఆయనకు ఇటీ-వల ఊరట లభించింది. కమిషన్ నివేదిక సిఫారసుల ఆధారంగా ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోరాదంటూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. మరోవైపు, ఈ నివేదికను సవాల్ చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌లో కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశిస్తూ విచారణను కేసీఆర్, హరీశ్‌రావుల పిటిషన్‌తోపాటు- అక్టోబరు 7కి హైకోర్టు వాయిదా వేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా స్మితా సభర్వాల్ సైతం ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.

# తిరుమల బ్రహ్మోత్సవాలకు శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)

ఇందులో భాగంగా శ్రీవారి తరఫున సేనాధిపతి అయిన శ్రీ విష్వక్సేనుల వారు ఆలయ మాడ వీధుల్లో ఊరేగింపుగా వెళ్లి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం అంకురార్పణ కార్యక్రమాల్లో భాగంగా ఆలయంలోని యాగశాలలో భూమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి పుట్టమన్నులో నవధాన్యాలను నాటారు. వైఖానస ఆగమోక్తంగా అంకురార్పణ ఘట్టాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో తిరుమలలోని పలు ప్రాంతాలను విద్యుద్దీపాల అలంకరణలతో కళ్లుమిరిమిట్లు- గొలిపేలా తీర్చిదిద్దారు. పూల అలంకరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. స్వామివారి బ్రహ్మోత్సవాలను నేరుగా తిలకించేందుకు భక్తులు భారీగా చేరుకుంటున్నారు.

# కెటిఆర్‌కు అరుదైన గౌరవం

(మొదటి పేజీ తరువాయి)

మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రవీందర్ యాదవ్ కూడా గుండవెల్లి వెంట ఉన్నారు. అక్టోబర్ 24న కాలిఫోర్నియాలోని యూనివర్సిటీ- ఆఫ్ కాలిఫోర్నియా శాన్ డియాగో (÷ఖఈ÷ూఉ)లో ఈ 'హెల్త్‌ఫెస్ట్ 2025' నిర్వహించనున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య నిపుణులు, విధాన నిర్ణేతలు, ఆవిష్కర్తలు, మార్పు తీసుకొచ్చేవారిని ఒకే వేదికపైకి తీసుకువచ్చి, భవిష్యత్ ఆరోగ్య సంరక్షణపై చర్చించడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశం. ఈ సదస్సులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వ్యక్తిగత వైద్యం, డిజిటల్ హెల్త్‌కేర్ ఆవిష్కరణలు, సమీకృత వైద్య సంరక్షణ, ప్రపంచవ్యాప్తంగా మెరుగైన ఆరోగ్య సేవలకు మార్గాలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చిస్తారు. ఈ అంతర్జాతీయ కార్యక్రమంలో కేటీ-ఆర్ కీలకోపన్యాసం ఇవ్వనున్నారు. తెలంగాణలో -టె-క్నాలజీ ఆధారిత పాలన, ఆవిష్కరణలతో కూడిన అభివృద్ధి, ఆరోగ్య రంగంలో తీసుకువచ్చిన విధానాలు ప్రపంచ ప్రజలకు ఎంతో విలువైనవిగా ఉంటాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ ఆహ్వానాన్ని కేటీఆర్ అంగీకరించినందుకు టచ్-ఎ-లైఫ్ ఫౌండేషన్ ధన్యవాదాలు తెలిపింది. హెల్త్‌ఫెస్ట్ 2025లో ఆయన భాగస్వామ్యం ఈ వేదికపై అర్థవంతమైన చర్చలకు దోహదపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# కెసిఆర్ కుటుంబ జల్సాలకు రాష్ట్రం తాకట్టు

(మొదటి పేజీ తరువాయి)

తీరును చూసి రాష్ట్రవ్యాప్తంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ లో చేరుతున్నారని తెలిపారు. ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి జిల్లా నాయకులే కాదు.. ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్ లో చేరడానికి వస్తున్నారని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారని, వారి కుటుంబ అవసరాల కోసం రాష్ట్రాన్ని తాకట్టు- పెట్టారని మండిపడ్డారు. అప్పుల భారం నుంచి రాష్ట్రాన్ని బయటపడేసేందుకు ప్రధానమంత్రి, కేంద్ర ఆర్థిక మంత్రిని పలుమార్లు కలిశామని చెప్పారు. రాష్ట్ర ప్రజలు ఉప్పు, పప్పు ఏది కొనుగోలు చేసినా పన్ను చెల్లిస్తున్నారని, ఆ పన్నులతోనే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామన్నారు. రాష్ట్ర ఖజానాలోని ప్రతి పైసాకు అధికారులు జవాబుదారీగా ఉండాలని సూచించారు. ఉద్యోగులు సకల జనుల సమ్మె చేసి ప్రత్యేక రాష్ట్రం కోసం కృషి చేస్తే గత పాలకులు ఉద్యోగులకు సంబంధించిన రూ.15 వేల కోట్ల బకాయిలు చెల్లించలేదని వెల్లడించారు. తమప్రభుత్వం రాగానే నెలకు రూ.700 కోట్ల చొప్పున ఉద్యోగుల బకాయిలు చెల్లించుకుంటూ వస్తున్నామని వివరించారు. పదేండ్లలో రాష్ట్రంలో ఒక బడి, రోడ్డు, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ప్రజలకు దక్కలేదన్నారు. గోదావరిపై లక్ష కోట్లు- అప్పు తెచ్చి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డితో కలిసి రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు నిరంతరం శ్రమిస్తున్నామని వివరించారు.

# ఆదివాసీలు దేశానికి మూలవాసులు: సీఎం రేవంత్ రెడ్డి











**● మేడారం గద్దెల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు... వందరోజుల్లో పనులు పూర్తి చేయాలని ఆదేశం**

**ములుగు, సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆదివాసీలు ఈ దేశానికి మూలవాసులని, వారి అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం మధ్యాహ్నం 12:27 గంటలకు హెలికాప్టర్ ద్వారా ములుగు జిల్లా ఎస్.ఎస్. తాడ్వాయి మండలంలోని మేడారం చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డిని మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు ఘనంగా ఆహ్వానించారు. గిరిజన సంప్రదాయ నృత్యాలతో, కొమ్ము కోయ సంస్కృతిని ప్రతిబింబించే ఆతిథ్యంతో సీఎం కి స్వాగతం లభించింది. అనంతరం సీఎం సమ్మక్క-సారలమ్మ అమ్మవార్లకు 68 కిలోల బంగారం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. తదనంతరం దేవాదాయ, గిరిజన సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఆలయ అభివృద్ధి, విస్తరణ ప్రణాళికలపై సీఎం పూజారులు, ఆదివాసీ సంఘాలతో చర్చించారు. ఆలయ నిర్మాణాలు రాతి కట్టడాలతోనే ఉండాలని, వందరోజుల్లో పనులు పూర్తయ్యేలా అధికారులు కృషి చేయాలని సీఎం ఆదేశించారు. జంపన్న వాగులో నీటి నిల్వ కోసం చెక్‌డ్యామ్‌ల నిర్మాణంపై కూడా సూచనలు ఇచ్చారు. తరువాత బహిరంగ సభలో మాట్లాడుతూ, మేడారం జాతర ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా గుర్తింపు పొందిందని, ఇది తెలంగాణ ప్రజల ఆత్మీయత, భక్తి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. "ఆదివాసీల పోరాట చరిత్ర, స్ఫూర్తి భవిష్యత్ తరాలకు అందించేలా అభివృద్ధి జరగాలి. ఇది డబ్బుతో కొలిచేది కాదు, నమ్మకంతో కొలిచేది" అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్రం కుంభమేళాకు వేల కోట్ల రూపాయలు కేటాయిస్తున్న తరుణంలో, మేడారం జాతరకు కూడా జాతీయ హోదా కల్పించాలని, నిధులు కేటాయించాలని ప్రధానికి పునరాలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, మేడారం గద్దెల పునరుద్ధరణలో భక్తుల విశ్వాసం, ఆదివాసీ ఆచార సాంప్రదాయాలకు భంగం కలగకుండా, గ్రానైట్ రాయి నిర్మాణాలతో శతాబ్దాల పాటు నిలిచిపోయేలా ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారికంగా జాతర నిర్వహించడం చారిత్రకమని పేర్కొన్నారు. అనంతరం మధ్యాహ్నం 2:45 గంటలకు ముఖ్యమంత్రి హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్‌కి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా అధికారులు, పూజారులు, గిరిజన సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

# సౌందరయ్యకి ఘనంగా నివాళులర్పించిన బిజెపి పరకాల పట్టణ శాఖ



**పరకాల, సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** నరహంతక నక్సలైటు గూండాలచే హత్య చేయబడ్డ, భరతమాత ముద్దుబిడ్డ భారతీయ జనతా పార్టీ నాయకులు, డా.సిరంగి సౌందరయ్య 24వ వర్ధంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ పరకాల పట్టణ శాఖ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో సౌందరయ్య కి ఘనంగానివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సౌందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సౌందరయ్య కుమారుడు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, వారికి నివాళులర్పించిన వారిలో బిజెపి నాయకులు చిన్న జంగారెడ్డి ,కాచం గురు ప్రసాద్, దేవునూరి మేఘనాథ్, ఆర్ పి జయంత్ లాల్, సిరంగి సతీష్, సంఘ పురుషోత్తం, కుక్కల విజయ్, పిట్ట వీరస్వామి, ఎర్ర రామన్న ,మార్త రాజభద్రయ్య ,మార్త బిక్షపతి, మిడిదొడ్డి నరేష్, వెలిశెట్టి శారద, నారాయణదాసు, దంచనాదుల సత్యం, కానుగుల గోపీనాథ్, ఆకుల రాజేందర్ ,ఆకుల శ్రీధర్, పైండ్ల తదితరులు పాల్గొన్నారు రంజిత్, దంచనాల కిరణ్, గునుగంటి రఘుపతి, ముత్యాల దేవేందర్, గలీఫ్, కృపేందర్ రెడ్డి ,ఉడుత చిరంజీవి, మేకల ప్రవీణ్, తడక విక్రం, మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇన్చార్జి ఎ.పి.ఎం. గుర్రం రాజేందర్‌కు ఘన సన్మానం



**చిట్యాల సెప్టెంబర్ 23 (పీసీడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలో వెలుగు మహిళా సమైక్య ఏపిఎం ఇన్చార్జి గా గుర్రపు రాజేందర్‌ను ప్రమోషన్ మీద బాధ్యతలు చేపట్టినందున అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు జన్నే యుగేందర్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య అన్నారు. ఆయన మాట్లాడుతూ... రాజేందర్ వెలుగు మహిళ సమైక్య లో సీసీగా పనిచేస్తూ అంచెలంచెలుగా ఎదుగుతూ ఇన్చార్జి ఏపిఎం గా బాధ్యతలు చేపట్టడం ఆనందంగా ఉందని అంబేద్కర్ యువజన సంఘం తరపున రాజేందర్ కు శుభాకాంక్షలు తెలిపారుABSF జిల్లా అధ్యక్షులు గోల్కొండ సురేష్. ధర్మ సమాధి పార్టీ జిల్లా కోశాధికారి శిలపాక నాగరాజు. అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రచార కార్యదర్శి కాట్కూరి రాజు పుల్యాల సురేష్. నాయకులు అంబేద్కర్ వాదులు పుల్ల ప్రభాకర్ జీడి సురేష్. భాస్కర్. మైదం మహేష్. పాముకుంట్ల చందర్ పాల్గొన్నారు.

# జెడి మల్లంపల్లి మండల అధ్యక్షుడు పాలెపు శ్రీనివాస్: బిఆర్ఎస్ నాయకుల అరెస్టులను ఖండిస్తున్నాం



**ములుగు సెప్టెంబర్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** మేడారం సమ్మక్క సారక్క పర్యటన సందర్భంగా బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నారని జెడి మల్లంపల్లి మండల పార్టీ అధ్యక్షుడు పాలెపు శ్రీనివాస్ గారు ప్రెస్ మీట్ లో తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 420 హామీలతో గద్దెనెక్కి నేడు అదే హామీలను తుంగల తొక్కారని ఆయన విమర్శించారు. రైతులను నట్టేట ముంచిన ఈ ప్రభుత్వం రైతాంగానికి ముందుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రైతులకు సరిపడా యూరియా సప్లై చేయలేని దద్దమ్మ ప్రభుత్వం ములుగు జిల్లాకు ఏ ముఖం పెట్టుకుని వస్తుందని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జెడి మల్లంపల్లి మండలం టౌన్ ప్రెసిడెంట్ చీదర సంతోష్, మండల యూత్ ప్రెసిడెంట్ మొర్రి రాజు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి రేణుకుంట్లా సురేష్, జిల్లా యూత్ వింగ్ నాయకులు చోటు మొహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత కాలనీపై వివక్ష సిగ్గుచేటు



**● రోడ్లపైనే పిచ్చి మొక్కలు మంచినీటి గేట్ వాల్! ● తొలగించకుంటే ఆందోళన చేస్తాం!**

**● కొన్ని కాలనీలో సైడ్ కాలువలు నిర్మించకపోవడం శోచనీయం! ● డిబీఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్ ● ప్రజాపాలన అంటే ఇదేనా? ● అధికారులు ప్రజాప్రతినిధులు దృష్టి సారించాలని డిమాండ్!**

**హన్మకొండ సెప్టెంబర్ 23(పిసిడబ్ల్యు న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65 వ డివిజన్ దేవన్నపేట లోని దళిత కాలనీ పై అధికారులు ప్రజా ప్రతినిధులు చిన్న చూపుతో వివక్షతలు ప్రదర్శిస్తున్నార ని రోడ్ల పైనే పిచ్చి మొక్కలు మంచి నీటి గేట్ వాళ్లు నిర్మించి పారిశుద్య నిర్వహణను సక్రమంగా నిర్వహించడం లేదని మరియు రెండు ఎస్సీ కాలనీల్లో మురుగు నీటి కాలువలను నిర్మించక పోవడం శోచనీయమని దళిత బహుజన ఫ్రంట్ (డిబీఎఫ్) జిల్లా కార్యదర్శి చుంచు నరేష్ అన్నారు. బతుకమ్మ కాలనీ 1 గల రోడ్ల పై పెరిగిన పిచ్చి మొక్కలను, మురుగునీటి కాలువతో పాటు రోడ్డుపై ప్రయాణానికి అడ్డుగా ఏర్పాటు చేసిన మంచినీటి గేట్ వాల్, మురుగునీటి కాలువలు లేని ప్రాంతాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న నాయకులకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు దళిత వాడలో ఉన్న సమస్యలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. వెంటనే రోడ్డు పైన ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి మురుగునీరు సక్రమంగా సైడ్ కాలువ నుండి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా రోడ్డుపై అడ్డుగా ఉన్నా మంచినీటి గేట్ వాళ్లు తొలగించి వేరే ప్రాంతంలో నిర్మించాలని లేని పక్షంలో డిబిఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో పిఎస్ ఎస్ డైరెక్టర్ చుంచు విజేందర్ (బి ఆర్ ఎస్), న్యాయవాది బి. సారంగ పాణి, డి బి ఎఫ్ 65 వ డివిజన్ అధ్యక్షులు ఇసంపల్లి కిరణ్, చుంచు సుందర్, రంజిత్, వివేక్, క్రాంతి, సంతోష్, సాయి, మరియు కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.



# 108, 102 సేవలు వినియోగించుకోవాలి




**హన్మకొండ సెప్టెంబర్ 23(పిసిడబ్ల్యు న్యూస్):** ప్రజలు అత్యవసర వైద్య సేవల నిమిత్తం 108 మరియు గర్భిణీ సమయంలో, ప్రసవానంతరం, శిశువుల సేవల నిమిత్తం 102 వాహనాలను వినియోగిం చుకోవాలని హన్మకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ. అప్పయ్య సూచించారు మంగళవారం డిఎంహెచ్ఓ ఛాంబర్ లో 108 మరియు 102 అందిస్తున్న సేవలను సమీక్షించారు. జిల్లాలో (17) 108 మరియు (7) 102 వాహనములు సేవలు అందిస్తున్నాయని, అయితే అయినవోలు, నడి కూడ, ఆత్మకూర్, ధర్మసాగర్, ముల్కనూర్, పరకాల దామెర, వేలేరు లలో సగటు వినియోగం చూసినట్లయితే తక్కువగా ఉందని వైద్య ఆరోగ్య సిబ్బందితో 108 సిబ్బంది సమన్వయంతో ఉంటూ శిక్షణ పొందిన నిపుణులైన సిబ్బంది కలిగి ఉన్న 108 సేవలను ప్రజలు వినియోగించుకునేలా చూడాలన్నారు. ఇటీవలే చెక్లిస్ట్ ప్రకారం అన్ని 108 వాహనాలను తనిఖీ చేసినట్లు ఆయన తెలిపారు. ఆగస్టు నెలలో 1827 మంది 108 వాహన సేవలు వినియోగించు కున్నట్లు ఇందులో 125 మంది గర్భిణి స్త్రీలు అలాగే 109 మంది కార్డియాక్ సేవలు వినియోగించు కున్నట్లు నవజాత శిశువుల కోసం ప్రత్యేక అంబులెన్స్ అందుబాటులో ఉందని అన్నారు. రోడ్డు ప్రమాదాల తో పాటు గర్భిణీ స్త్రీలు, కార్డియాక్ పాయిజన్ స్ట్రోక్ శ్వాస సమస్యలు తీవ్రమైన జ్వరం ఫిట్స్ అపస్మారక స్థితిలో కూడా 108 సేవలను వినియోగించు కోవచ్చునని అన్నారు. వరంగల్ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ నసీరుద్దీన్ వాహనాల వారీగా అందిస్తున్న సేవలను వివరించారు. ఈ సమీక్షలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ మంజుల, డాక్టర్ ఇక్త దార్‌అహ్మద్ ప్రోగ్రాం మేనేజర్ నసీరుద్దీన్, డెమో వి అశోక్ రెడ్డి, హనుమకొండ జిల్లా కో..ఆర్డినేటర్ ఎం శ్రీనివాస్ వరంగల్ కో..ఆర్డినేటర్ భరత్ కుమార్ పాల్గొన్నారు

# జీఎస్టీ 2.0 అమలు నేపథ్యంలో వ్యాపార, వాణిజ్య కేంద్రాలను సందర్శించిన కరీంనగర్ బిజెపి శ్రేణులు...

- గూడ్స్ సర్వీస్ టాక్స్ పన్నుల తగ్గింపు (జీఎస్టీ ) పట్ల ప్రజలు, వ్యాపారులు సంతోషంతో ఉన్నారు..
- నిత్యావసర వస్తువులకు 5 శాతం సాధారణ వస్తువులకు 18 శాతం, విలాసవంతమైన, హానికరమైన వస్తువులకు 40 శాతం పన్ను విధానాన్ని ప్రతి ఒక్కరూ స్వాగతిస్తున్నారు...
- నాలుగు పన్ను శ్లాబులను రద్దు చేసి, ఒక సరళమైన మూడు అంచెల విధానాన్ని తీసుక వచ్చి, పన్ను భారాన్ని తగ్గించిన ప్రధాని మోడీకి, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు....
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ప్రోగ్రాం కన్వీనర్ గుగ్గిల్లపు రమేష్ ...



**కరీంనగర్,సెప్టెంబర్(పీసీడబ్ల్యూ న్యూస్):** కేంద్ర ప్రభుత్వం సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి వచ్చిన గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్ పన్నుల తగ్గింపులు దేశ ఆర్థిక విధానానికి, వినియోగదారుల ఖర్చులలో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలకనున్నాయని, జీఎస్టీ 2.0 పై ప్రజలు, వ్యాపార వాణిజ్య వర్గాలు సంతోషంతో ఉన్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిలపు రమేష్ అన్నారు. నూతన జిఎస్టి అమలైన నేపథ్యంలో కరీంనగర్ బిజెపి శ్రేణులు పట్టణంలోని పలు వాణిజ్య, వ్యాపార కేంద్రాలను సందర్శించి, వ్యాపారులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా జీఎస్టీ ప్రోగ్రాం కన్వీనర్ గుగ్గిల్లపు రమేష్, కో కన్వీనర్లు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, కన్న కృష్ణ, రంగు భాస్కరాచారి లు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చాక ప్రజలందరూ ఉపయోగించుకునే అన్ని రకాల ముఖ్యమైన వస్తువులపై టాక్స్ తగ్గింపు ఇదే మొదటిసారి అని తెలిపారు. ముఖ్యంగా గతంలో ఉన్న నాలుగు పన్ను శ్లాబులను రద్దు చేసి, ఒక సరళమైన మూడుఅంచెల విధానాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందని, నిత్యావసర వస్తువులకు 5 శాతం, సాధారణ వస్తువులకు 18 శాతం, విలాసవంతమైన, హానికరమైన వస్తువులకు 40 శాతం తో జిఎస్టి వర్తించేలా మార్పులు చేపట్టి, ప్రజలకు, వినియోగదారులకు మేలు జరిగేలా మోడీ ప్రభుత్వం చారిత్రక నిర్ణయం తీసుకుందన్నారు. ఈ నిర్ణయం వల్ల భారతీయ ప్రజలందరికీ, వినియోగదారులకు, వ్యాపారాలకు నేరుగా ప్రయోజనం చేకూర్చనుందన్నారు. ప్రధానంగాగతంలో అత్యధికంగా ఉన్న 28 శాతం శ్లాబును పూర్తిగా తొలగించారని, పాన్ మసాలా, గుట్కా, సిగరెట్లు, బీడీలు, లగ్జరీ వస్తువులు, జూదం వంటి కొన్ని వస్తువులకు మాత్రమే 40 శాతం జిఎస్టి వర్తించనుందని తెలిపారు. గృహోపకరణాలు వంటి వాటిపై జీఎస్టీ 12 శాతం, 18 శాతం నుండి కేవలం 5 శాతం కి తగ్గిందన్నారు. టీవీలు, ఏసీలు, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషిన్ల వంటి ఉపకరణాలపై గతంలో ఉన్న 28 శాతం జీఎస్టీ ఇప్పుడు 18 శాతం కి తగ్గిందని, దీంతో ఈ వస్తువులు గణనీయంగా చౌకగా లభించనున్నాయన్నారు. హెల్త్ సెక్టార్ లో ప్రజలకు ఊరట నిచ్చే విధంగా మార్పులు జరిగాయని, మెడిసిన్స్ ఇకపై చౌకగా లభించనున్నాయన్నారు. జీవిత, ఆరోగ్య బీమా పాలసీలకు జీఎస్టీ నుంచి మినహాయింపు లభించడం గొప్ప విషయమన్నారు. ఈ రేట్ల తగ్గింపుల వల్ల కేంద్ర ప్రభుత్వం ఏటా వేల కోట్ల ఆదాయం కోల్పోతున్న ప్రజల మేలు, సంక్షేమం కోసం మాత్రమే మోడీ ప్రభుత్వం ఆలోచన చేసి జిఎస్టిలో పెనుమార్పులు చేపట్టిందన్నారు. ముఖ్యంగా నిత్యావసర వస్తువులపై పన్నులు తగ్గించడం వల్ల వినియోగదారుల చేతిలో డబ్బు మిగిలి, డిమాండ్ పెరుగుతుందని, దేశీయ మార్కెట్లు మరింత ఆకర్షణీయంగా మారి, దేశీయ వస్తువులకు డిమాండ్ పెరిగి, ఉత్పత్తిదారులకు, వ్యాపారులకు తగిన మద్దతు లభిస్తుందన్నారు. అలాగేప్రపంచ వ్యాపారాలకు భారత మార్కెట్ ఒక ఆకర్షణ గా నిలవబోతుందన్నారు. ప్రధానంగా మోడీ ప్రభుత్వం అంతర్జాతీయ సుంకాల ప్రభావాన్ని తట్టుకోవడానికి, దేశ ఆర్థిక స్థిరత్వాన్ని బలోపేతం చేయడానికి ప్రయత్నిస్తు, వినియోగదారుల పన్ను భారాన్ని తగ్గించడానికి చర్యలు చేపట్టిందన్నారు. రాబోయే కొన్ని నెలల్లో ఈ సాహసోపేతమైన సంస్కరణలు ఎంత ప్రభావవంతంగా ఉంటాయో ప్రపంచ దేశాలకు అర్థమవుతుందన్నారు. జీఎస్టీ పై సంచలన నిర్ణయం తీసుకొని, ప్రజలకు వినియోదారులకు పన్ను భారాన్ని తగ్గించిన ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్, కేంద్ర ప్రభుత్వానికి,ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నరహరి లక్ష్మారెడ్డి, గుడ్ల శ్రీనివాస్, అవదుర్తి శ్రీనివాస్, తనకు సాయి, మాసం గణేష్, నాంపల్లి శ్రీనివాస్, తోట అనిల్, రాజు, కోటేశ్వర్, లడ్డు ముందడ, మునీందర్ లతోపాటు పట్టణ బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఐడిఎస్ఎంటి పనులు వేగవంతం చేయండి...

- టవర్ సర్కిల్‌కు వచ్చేవారికి పార్కింగ్ స్థలం లేక ఇబ్బందులు పడుతున్నారు.
- పనులు పరిశీలించి వెంటనే పూర్తి చేయాలని ఆదేశించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి




**కరీంనగర్,సెప్టెంబర్23(పీసీడబ్ల్యూ న్యూస్):** ఐడిఎస్ఎంటి పనులు త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆదేశించారు.వివిధ పనుల పై టవర్ సర్కిల్ పరిసర ప్రాంతాలకు వచ్చేవారికి పార్కింగ్ స్థలం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అందుకే పనులు వేగవంతం చేయాలని నరేందర్ రెడ్డి కోరారు. కాంప్లెక్స్ షట్టర్స్ కూడా వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని నెల రోజులలో అన్ని పనులు పూర్తి చేయాలని నాణ్యత విషయంలో రాజీ పడొద్దని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డిఈఈ రాజేంద్ర ప్రసాద్,ఎఈ సతీష్, కాంట్రాక్టర్ శ్రీనివాస్,అజ్మల్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పిసిడబ్ల్యూ న్యూస్ ఛానల్ కథనంతో అధికారుల్లో కదలిక

- చిట్కుల్, ముత్తంగి నూతన కాలనీలలో వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం
- త్వరలో 6 కోట్ల రూపాయలతో బాక్స్ డ్రైనేజ్ పనులు.
- జాతీయ రహదారి నుండి విజేత కాలనీ వరకు నూతన సిసి రోడ్డు.
- వరద ముంపు కాలనీలలో స్వయంగా క్షేత్రస్థాయి పర్యటన
- పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈనెల 21వ తేదీన సంగారెడ్డి పి సి డబ్ల్యూ న్యూస్ ఛానల్ రిపోర్టర్లు జలమయమైన కాలనీ లోని ప్రజలను కలిసి వారి సమస్యలను అధికారుల దృష్టికి వెళ్లేలా ప్రయత్నం చేయడంతో కదిలిన అధికార యంత్రాంగం.సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గంతెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ముత్తంగి, ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ గ్రామాల పరిధిలో నూతనంగా ఏర్పడిన కాలనీలలో వరదనీరు మూలంగా ఏర్పడుతున్న సమస్యకు శాశ్వత ముగింపు పలుకుతూ అతి త్వరలో ఆరు కోట్ల రూపాయలతో బాక్స్ డ్రైనేజ్ నిర్మాణ పనులను ప్రారంభించబోతున్నట్లు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.మంగళవారం ముత్తంగి పరిధిలోని విజేత కాలనీ, చిట్కుల్ పరిధిలోని ఓడిఎఫ్ కాలనీ, రమణయ్య ఎంక్లేవ్, నాగార్జున కాలనీ,రాధమ్మ కాలనీ,బాలాజీ నగర్, బృందావన్ కాలనీ,రాయల్ కాలనీలలో ఎమ్మెల్యే జిఎంఆర్ స్వయం గా పర్యటించారు.వివిధ శాఖల అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు.స్వయంగా ప్రజలను కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ముత్తంగి, ఇస్నాపూర్ చెరువుల నుండి అలుగులు పారుతూ జాతీయ రహదారి మీదుగా ప్రవహిస్తున్న నీటిని కాలనీలలోకి వెళ్లకుండా నూతన బాక్స్ డ్రైనేజీ ద్వారా చిన్న వాగు లోకి పంపించడం జరుగుతుందని తెలిపారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఏర్పాటు అవుతున్న నూతన కాలనీలలో మౌలిక వస్తువుల కల్పనకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఇస్నాపూర్, ముత్తంగి చిట్కుల్ గ్రామాల పరిధిలో ఇటీవల పదుల సంఖ్యలో నూతన కాలనీలు ఏర్పాటయ్యాయని వాటిలోనూ మౌలిక వస్తువుల కల్పనకు నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు.ముత్తంగి పరిధిలోగల ఎంక చెరువు సుందరీకరణ పనులు కొనసాగుతున్నాయని 29వ తేదీన జరగనున్న బతుకమ్మ పండుగ సందర్భంగా చెరువు ప్రాంగణంలో పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాలని సంబంధిత మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్కను రెండు రోజుల్లో తొలగించాలని అధికారులను ఆదేశించారు. గుర్రపు డొక్క తొలగింపు యంత్రాన్ని వెంటనే పంపించాలని హెచ్ఎండిఏ ఉన్నత అధికారులకు సూచించారు.జాతీయ రహదారి విస్తరణ పనుల మూలంగ గత కొన్ని నెలలుగా ముత్తంగి గ్రామ పరిధిలోని వివిధ కాలనీలకు మంచినీటి సరఫరా ఆగిపోయిందని వెంటనే మంచినీటి పైపులైన్ల పునరుద్ధరణ పనులు ప్రారంభించాలని నేషనల్ హైవేస్ డి ఈ రామకృష్ణ ను ఆదేశించారు.పటాన్చెరు నుండి రుద్రారం వరకు జాతీయ రహదారిపై వరదనీరు నిలవకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని సూచించారు. ముత్తంగి గ్రామ పరిధిలోని విజేత కాలనీలో అతి త్వరలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు.ప్రజల సమస్యల పరిష్కారమే తమ ఎజెండా అని వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని తెలిపారు.

# వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ కార్యక్రమం



**గంగాధర సెప్టెంబర్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా కరీంనగర్ పట్టణంలో ఈ రోజున వాసవి అంతర్జాతీయ సంస్థ అధ్యక్షులు సూచన మేరకు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆవిర్భావం పురస్కరించుకొని చలికాలం వస్తున్న సందర్భంగా వా సవి క్లబ్ కాపుల్స్ , కరీంనగర్ వారు అధ్యక్షులు జిల్లా జగదీష్ అద్వర్యములో దుప్పట్లు చద్దర్లు పంపిని మరియు కార్యదర్శి సుద్దాల వెంకటేష్ ట్రెసెరర్ బండ అజయ్ రామ్ పేదలకు చెద్దర్లు కొని పంపిణి చేసినారు జై శ్రీ రామ్ జై జై వాసవి ఇట్టి కార్యక్రమానికి ఆర్యవైశ్య సోదరులు పాల్గొన్నారు.

# కోటిమంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**చిట్యాల సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలోని రైతు వేదికలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తున్నానని ఆయన అన్నారు రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం పనిచేస్తుంద న్నారు ప్రభుత్వ ఆస్పత్రి లలోఅన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామ న్నారు పేదవారికి నాణ్యమైన వైద్యం అందిస్తున్నామని అన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధి చేయలేదన్నారు మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు మహిళల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి మండల అధ్యక్షులు గుట్ల తిరుపతి. జిల్లా అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య. కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# జిహెచ్ఎంసి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన 35వ అంతర్ జిల్లా సబ్ జూనియర్ కబడ్డీ సెలక్షన్స్.

- క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేసిన నర్రా బిక్షపతి పటేల్.
- పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు, ఎండిఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ శ్రీ మాదిరి ప్రిథ్వీరాజ్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పట్టణ పరిధిలోని 35వ అంతర్ జిల్లా కబడ్డీ సబ్ జూనియర్ ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి జిల్లా స్థాయి ఎంపిక పోటీల్లో భాగంగా పటాన్చెరు పట్టణం జిహెచ్ఎంసి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసినటువంటి సబ్ జూనియర్ కబడ్డీ ఎంపిక ప్రక్రియలో భాగంగా ఈరోజు నర్ర బిక్షపతి క్రీడాకారులకు క్రీడా(కబడ్డీ) వస్త్రాలు అందజేస్తున్నటువంటి కార్యక్రమంలో అలాగే కబడ్డీ టీం ఎంపిక కార్యక్రమంలో పాల్గొని క్రీడాకారుల ఉద్దేశించి పృథ్వీరాజ్ మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన ప్రిథ్వీరాజ్ విద్యార్థి జీవితంలో విద్య ఎంత ముఖ్యమో, క్రీడలు కూడా అంతే ముఖ్యమైనవి అని,ఈ వేదిక ద్వారా రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విజయం సాధించే క్రీడాకారులు మరింత ముందుకు రావాలని ఆశిస్తున్నాను" అని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కుమార్ యాదవ్, బిక్షపతి,ఎల్లయ్య, గౌస్, గౌతమ్,శ్రీనివాస్ గౌడ్,వివిధ కాలేజీల పీఈటీలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌కు ఆహ్వానం

### ప్రత్యేక అతిథిగా ఆహ్వానించిన మాజీ కౌన్సిలర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డిపల్లి చౌరస్తా వద్ద గల సన్ రైస్ హాస్పిటల్ రోడ్డులో ఈనెల 25 తేదిన మాజీ కౌన్సిలర్ కొత్తపల్లి శ్రీకాంత్ (నాని)ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేయబోతున్న శివ శక్తి డిజిటల్ ఫ్లెక్సీ ప్రింటింగ్ షాప్ ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కు ప్రత్యేక అతిథిగా ఆహ్వాన పత్రిక అందజేసి ఆహ్వానం పలికారు. మధుసూదన్ రెడ్డి,జీవి శ్రీనివాస్,వెంకట్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మాణిక్ రావు




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహీర్ పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు దినకర్ మాతృమూర్తి మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటీ మాణిక్ రావు వారి నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. తదనంతరం పార్టీ అధిష్టానం, ఎమ్మెల్యే వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటాం అని మనోధైర్యాన్ని కల్పించారు. ఎమ్మెల్యేతో పాటు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నర్సింలు, మాజీ సర్పంచ్ ఖలీమ్, సందీప్,వాజీద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చింత ప్రభాకర్న ప్రభాకర్‌ను కలిసిన పిసిడబ్ల్యూ న్యూస్ ఛానల్ రిపోర్టర్స్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు చింత ప్రభాకర్ ని సంగారెడ్డి పట్టణంలో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి న సంగారెడ్డి జిల్లా పి సి డబ్ల్యూ న్యూస్ ఛానల్ రిపోర్టర్స్ అంబాల కిరణ్ కుమార్ పటాన్చెరు నియోజకవర్గ రిపోర్టర్ కడిగి రాజు. ఈ సందర్భంగా టి సి డబ్ల్యూ న్యూస్ ఛానల్ ఎప్పుడు స్థాపించారు దానికి అనుబంధంగా ఉన్నటువంటి పేపర్, చానల్స్ సీఈఓ మహమ్మద్ భాషా గురించి ఎమ్మెల్యే కి వివరించడం జరిగింది. ఎంత సహనంతో ఓర్పుతో ఛానల్ గురించి వివరిస్తున్న క్రమంలో విన్నటువంటి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఈ సందర్భంగా వారు ఛానల్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక సమస్యలను మా దృష్టికి, ప్రభుత్వం దృష్టికి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ప్రజలకు మేలు చేసే విధంగా ఛానల్ పనిచేయాలని వారు కోరారు.

## పిల్లల్లో పోషణ లోపం ఉండకూడదు: జిల్లా సంక్షేమ అధికారి జే. జయంతి




**హన్మకొండ సెప్టెంబర్ 23(పిసిడబ్ల్యు న్యూస్):** చిన్న పిల్లల్లో (6 సంవత్సరాల లోపు) ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉండకూడదని జిల్లా సంక్షేమ అధికారి జే. జయంతి అన్నారు. పోషణ మాసం మరియు స్వస్త నారి స్వశక్త్ పరివార్ అభియాన్‌లో భాగంగా ఆత్మకూర్ మండలం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జయంతి హాజరై పి హెచ్ సీ పరిధి లోని అంగన్వాడీ కేంద్రాల పోషకాహర లోపం ఉన్న పిల్లలకు ఆరోగ్య పరీక్షలు చేపించారు. ఈ కార్యక్రమం లో ఆత్మకూర్ పి హెచ్ సీ మెడికల్ ఆఫీసర్ స్వాతి, హెల్త్ సూపర్వైసర్ రాజ్యలక్ష్మి పిల్లలుకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు ఇచ్చారు.పోషణ అభియాన్ జిల్లా కో..ఆర్డినేటర్ సుమలత, ఐ సి డి ఎస్ సూపర్వైసర్ ఉమాదేవి మరియు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## స్వయంభూ తుల్జా భవాని మాత దేవాలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్

### నవరాత్రుల సందర్భంగా అన్నదానం కోసం లక్ష రూపాయల విరాళం అందజేత



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** దసరా శరన్నవరాత్రులను పురస్కరించుకొనిసంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ గ్రామంలో గల శ్రీ స్వయం భూ తుల్జా భవాని మాత దేవాలయాన్ని మంగళవారం పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రులను పురస్కరించుకొని ఆలయంలో అన్నప్రసాద కార్యక్రమానికి లక్ష రూపాయల సొంతినిధులను విరాళంగా అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వయం భూగా వెలసిన అమ్మవారి దేవాలయ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్

- 57 లక్షల రూపాయల విలువైన చెక్కుల అందజేత







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):**సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, మున్సిపాలిటీలు,డివిజన్లకు సంబంధించిన 125 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా మంజూరైన 57 లక్షల 74 వేల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. అత్యవసర పరిస్థితుల్లో మెరుగైన వైద్య సహాయం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని ఆయన అన్నారు.నియోజకవర్గంలో అర్హులైన లబ్ధిదారులకు పూర్తి పారదర్శకతతో ప్రభుత్వ పథకాలు అందజేస్తున్నామని తెలిపారు.

## సనాతన ధర్మ రక్షకుడు బండి సంజయ్ కుమార్...

### - ప్రముఖ ఆధ్యాత్మిక, అమ్మవారి ఉపాసకురాలు కొండూరి పద్మావతి





**కరీంనగర్,సెప్టెంబర్23(పీసీడబ్ల్యూ న్యూస్):** సనాతన ధర్మాన్ని నిలబెట్టడానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఎంతో కృషి చేస్తున్నారని, సనాతన ధర్మ రక్షకులుగా బండి సంజయ్ చరిత్రలో నిలిచిపోతారని ప్రముఖ ఆధ్యాత్మిక, అమ్మవారి ఉపాసకురాలు కొండూరి పద్మావతి అన్నారు. శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ మహాశక్తి దేవాలయంలో మంగళవారం రోజున హైదరాబాద్ కు చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక, అమ్మవారి ఉపాసకురాలు కొండూరి పద్మావతి వేలాదిగా తరలివచ్చిన మహిళలకు సౌందర్య లహరి, కనకధారాస్తోత్రాలతో పాటు వివిధ దేవతా స్తోత్రాలు పారాయణం చేస్తూ సవివరంగా అర్థమయ్యే రీతిలో భక్తులకు వివరించారు. అలాగే ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశాన్ని కాపాడడానికి సైనికులు, దేశభక్తులు ఎంత కష్టపడుతున్నారో అలాగే సనాతన ధర్మాన్ని రక్షించడానికి ప్రతి ఒక్కరు కష్టపడాలని తెలిపారు. రాజకీయాలే ముఖ్యమని భావించకుండా ధర్మాన్ని నిలబెట్టడానికి కార్పొరేటర్ నుంచి కేంద్ర మంత్రి స్థాయికి ఎదిగిన కూడా ధర్మాన్ని బండి సంజయ్ విడిచిపెట్టలేదని, ధర్మ పరిరక్షణ కోసం ఆయన చేస్తున్న కృషికి అమ్మవార్ల ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని తెలిపారు. ఇక్కడ శ్రీ మహాశక్తి దేవాలయాన్ని నిర్మించి ధర్మ రక్షణ కోసం బండి సంజయ్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. నేడు ఈ దేవాలయాన్ని దర్శించడానికి ఎన్నో వేలమంది వస్తున్నారని, అమ్మవారి దీక్షను ఎంతో మంది చేపట్టడం, వివిధ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం సంతోషకరంగా ఉందన్నారు. **పసుపు కొమ్ముల అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు...** శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం రోజున పసుపు కొమ్ముల అలంకరణలో, గాయత్రి దేవి రూపంలో దుర్గా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం లింగార్చన నిర్వహించారు. **నేడు(బుధవారం) అమ్మవారికి శాకాంబరి అలంకరణ.** శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం రోజున శ్రీ మహాశక్తి దేవాలయ శ్రీ మహాదుర్గ అమ్మవారు శాకంబరీ అలంకరణలో, శ్రీ అన్నపూర్ణాదేవి అవతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.



## సారథి పోర్టల్ సేవలను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి...

- ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్..
- తిమ్మాపూర్ ఆర్టిఏ కార్యాలయంలో సారథి పోర్టల్ సేవలు ప్రారంభం..
- సారథి పోర్టల్ ద్వారా పొందిన మొట్టమొదటి లర్నింగ్ లైసెన్స్ అందజేత..



**తిమ్మాపూర్,సెప్టెంబర్23(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన సారథి పోర్టల్ సేవలను కరీంనగర్ జిల్లా ప్రజలు వినియోగించుకోవాలని ఆర్టిఏ నెంబర్ పడాల రాహుల్ పేర్కొన్నారు. సారథి పోర్టల్ ద్వారా అత్యుత్తమైన సేవలు అందుతాయని, ప్రజలు వీటిని వినియోగించుకోవాలని సూచించారు. మంగళవారం తిమ్మాపూర్ లోని ఆర్టిఏ కార్యాలయంలో సారథి పోర్టల్ ద్వారా మొట్టమొదటిసారి పొందిన లర్నింగ్ లైసెన్స్ ను మెంబర్ పడాల రాహుల్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పడాల రాహుల్ మాట్లాడుతూ ఇప్పటివరకు లర్నింగ్ లైసెన్సులు పర్మినెంట్ లైసెన్సులు ఇతర లైసెన్స్ లో స్లాట్ బుకింగ్ లు టీజీ ట్రాన్స్పోర్టు వెబ్సైట్ ద్వారా జరిగేవని పేర్కొన్నారు. ప్రస్తుతం సారథి పోర్టల్ ద్వారా లర్నింగ్ లైసెన్సులు పర్మినెంట్ లైసెన్సులు ఇతర లైసెన్సులకు సంబంధించి సారథి పోర్టల్ ద్వారా ఆన్లైన్లో స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు. http://sarathi.parivahan.gov.in/sarathiservicesలో స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చని సూచించారు. లైసెన్సుదారుడు ఇతర రాష్ట్రాల్లో నివాసం ఉండి ఉద్యోగరీత్యా, ఇతర కారణాల దృష్ట్యా తెలంగాణ రాష్ట్రానికి వచ్చినప్పుడు ఆ వ్యక్తి డైరెక్ట్ గా సారథి పోర్టల్ ద్వారా చిరునామా మార్పు గురించి ఆన్లైన్లో స్లాట్ బుక్ చేసుకొని సేవలను పొందవచ్చని పడాల రాహుల్ పేర్కొన్నారు. గతంలో ఆ లైసెన్స్ దారుడు సంబంధిత ఆర్టీవో ఆఫీస్ నుంచి లైసెన్సులకు సంబంధించిన ఎన్వోసీ తీసుకురావాల్సిన అవసరం ఉండేదన్నారు. సారథి పోర్టల్ సేవల వల్ల ఎటువంటి ఎన్ఓసి తీసుకురావాల్సిన అవసరం లేకుండానే సేవలను వినియోగించుకోవచ్చని తెలిపారు. ఇందులో భాగంగా కొత్తగా లర్నింగ్ లైసెన్సు తీసుకునేవారు స్లాట్ బుక్ చేసుకునే సమయంలో సంబంధిత డాక్యుమెంట్స్ అప్లోడ్ చేసిన తర్వాత విధిగా ఐదు నిమిషాల నిడివిగల రోడ్డు భద్రతకు సంబంధించిన నియమ నిబంధనల వీడియోను చూడాలని, ట్రాఫిక్ నిబంధన పై అవగాహన పెంపొందించుకోవాలని రాహుల్ సూచించారు. లర్నింగ్ లైసెన్సులు తీసుకునే వారు తప్పకుండా రోడ్డు భద్రత సంబంధించిన నిబంధనలపై కచ్చితంగా అవగాహన పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. తిమ్మాపూర్ ఆర్టిఏ కార్యాలయంలో ఈరోజు సారథి పోర్టల్ సేవలు ప్రారంభించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐ రవికుమార్ ఆర్టిఏ కార్యాలయ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుంచే నాయకులుగా ఎదుగాలి

- బిఆర్ఎస్వి జిల్లా ఇంచార్జి నాయకులు




**చిట్యాల సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండలంలోని జుకల్ BNR పక్షన్ హాల్‌లో బి.ఆర్.యస్.వి చిట్యాల మండల నాయకులు గుర్రం సుశ్రీత్, పుట్టపాక నర్సింహా గారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన బి.ఆర్.యస్.వి జిల్లా సీనియర్ నాయకులు సెగ్గం దినేష్, భూపాలపల్లి మండల అధ్యక్షులు అమృత అశోక్, జిల్లా నాయకులు, కొల్లోజు దిలీప్ కుమార్ గార్లు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర లో ఎక్కడ చూసిన ఏ జిల్లాలో చూసిన కేసిఆర్ చేసిన అభివృద్ధి కనబడుతుందని ప్రతి ఒక్క జిల్లాలో చూసిన విద్యా వ్యవస్థను పెంపొందించిన గణిత మన కేసీఆర్ గారిని అలాగే జిల్లాలో ఉన్నటువంటి మెడికల్ కాలేజ్ , డిగ్రీ కాలేజ్ ,ఐటిఐ కాలేజ్ , జూనియర్ కాలేజీ ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతి ఒక్క మండలంలో ఉన్నటువంటి మోడల్ స్కూల్, గురుకులాలు, భూపాలపల్లిని విద్యా వ్యవస్థలో ముందునుంచి ఉన్నటువంటి ఘనత మన నాయకుడు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు రాష్ట్రంలో విద్యా సంస్థకు మంత్రి లేకపోవడం సిగ్గుచేటని మన జిల్లాలో చూసుకున్నట్లయితే ఇప్పుడు జరుగుతున్నటువంటి విద్యా వ్యవస్థలోని సమస్యలను తీర్చాలంటే ప్రతి ఒక్క విద్యార్థి బి ఆర్ ఎస్ వి జెండా చేతుల పట్టాలని సూచించారు.జిల్లా నాయకులు దేవేందర్ యాదవ్, బానోతు మహేశ్వర్ ,ఎర్రవెల్లి ప్రశాంత్, యాదవ్ ,భూక్య హరీష్, రాజు చిట్యాల మండలం విద్యార్థులు పాల్గొన్నారు.

## హుజురాబాద్‌లో ఘనంగా జాతీయ ఆయుర్వేద దినోత్సవం...






**హుజురాబాద్,సెప్టెంబర్23(పీసీడబ్ల్యూ న్యూస్):** పతంజలి యోగా సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయుర్వేద వైద్యులను యోగా సమితి సభ్యులు సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయుర్వేద వైద్యులు డాక్టర్ జనార్ధన శర్మ మాట్లాడుతూ, భారతీయ సనాతన వైద్య విధానమైన ఆయుర్వేదం సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదిస్తుందని, దీనివల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని తెలిపారు. ఆయుర్వేద పితామహుడు ధన్వంతరి జయంతి రోజున ఈ కార్యక్రమం జరుపుకోవడం ఆనందంగా ఉందని ఆయన అన్నారు.పతంజలి యోగా సమితి అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఆయుర్వేదం గొప్పతనాన్ని ప్రజలు గుర్తించారని, అందుకే తిరిగి ఆయుర్వేద చికిత్సల వైపు మొగ్గు చూపుతున్నారని చెప్పారు. ఆయుర్వేద మందులతో అనేక రకాల వ్యాధులను నయం చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయుర్వేద వైద్యులు మీనాక్షి, చల్లురి శ్రీధర్, రవీందర్ రెడ్డి, జ్యోతి, రమేష్ రెడ్డి, రామ్ ప్రసాద్, అనిల్, వెంపటి సదానందం, ప్రభాకర్, శశిధర్, పవన్, రాధాకృష్ణ, చందు, వేణు, శ్రీనివాస్, వాసు, శ్రీరామ్ రెడ్డి, ప్రశాంత్, నవీన్ రెడ్డిలతో పాటు పతంజలి యోగా సమితి సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యులను ఘనంగా సత్కరించారు.

PCW తెలుగు దినపత్రిక




# దేశప్రధాని నరేంద్రమోదీ చిత్రాపటానికి పాలాభిషేకం

**● వరంగల్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి డా, గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**






**నర్సంపేట సెప్టెంబర్ 23, (పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట నియోజకవర్గం, నర్సంపేట పట్టణం వరంగల్ రోడ్ చౌరస్తా దగ్గర మన దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ జిఎస్టీ తగ్గింపు చేసిన సందర్భంగా నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ మరియు రూరల్ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాలాభిషేక కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా,గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొని,నరేంద్ర మోదీ చిత్రా పటానికి పాలాభిషేకం చేశారు.అనంతరం రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.మోదీ ప్రభుత్వం పేదల, రైతుల, విద్యార్థుల, మధ్యతరగతి కుటుంబాల, యం ఎస్ యం ఈ ఎస్ అందరి జీవితాన్ని సులభతరం చేయడానికి - జీఎస్ టీ లో 28% నుంచి 18%, 18% నుంచి 5%, 12% నుంచి 5% ..18% నుంచి 0% వరకు భారీ తగ్గింపులు చేసింది. ఇది నిజమైన పండుగ కానుక.మహిళలు, గృహిణులు ఆనందంగా చెబుతున్నారు.. "ఇంటి ఖర్చులు తగ్గడం వల్ల పండుగలలో మరింత సంతోషం వచ్చింది. ఇది మాకు మోదీ కానుక అని సంతోషిస్తున్నారు. వ్యవసాయ యంత్రాలపై పన్ను తగ్గడం వల్ల ఖర్చులు తగ్గి, ఆదాయం పెరగనుంది. ఎప్పటిలాగే మోదీ ప్రభుత్వం రైతు స్నేహపూర్వక ప్రభుత్వం అని మరోసారి నిరూపించుకుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.దినసరి అవసరాల వస్తువులు, గృహ వినియోగ వస్తువులపై ధరలు తగ్గడం వల్ల జీవన వ్యయం గణనీయంగా తగ్గనుంది. పండుగల సమయంలో పేద కుటుంబాలకు ఇది నిజమైన బహుమతి. రైతు ఖర్చులు తగ్గి ఉత్పత్తి పెరిగేలా మోదీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.విద్యార్థులపై భారమయ్యే పన్నులు తగ్గించి, విద్య ఖర్చులు తక్కువ చేయబడింది.మధ్యతరగతి కుటుంబాల కలల వాహనాలు ఇప్పుడు మరింత అందుబాటులో ఉండేలా.. సామాన్యుడి కలల వాహనాలు ఇక మరింత తక్కువ ధరకు లభించనున్నాయి.ఇంటి సదుపాయాలు తక్కువ ధరలో అందేలా మోదీ ప్రభుత్వం మార్పులు చేసింది.ప్రాసెస్ రిఫార్మ్స్ యం ఎస్ యం ఈ ఎస్ పెద్ద వరం లాంటిది. ఆటోమేటిక్ రిజిస్ట్రేషన్ 3 రోజుల్లో ,సులభమైన రీఫండ్ సిస్టమ్, జీరో రేటెడ్ సప్లైలు. చిన్న వ్యాపారాలు, యంఎస్ యం ఈ ఎస్ కి భారీగా ప్రయోజనం జరగనుంది.నీతి గల, నిజాయితీ గల మోదీ ప్రభుత్వంలో సామాన్య ప్రజలపై పన్నుల భారం తగ్గింది. కేంద్రమంతటా వినియోగదారులకు ఉపశమనం కలిగించేలా నిర్ణయాలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నర్సింహ రాములు, రాష్ట్ర ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు,పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్,జిల్లా నాయకులు కునమల్లా పృథ్వీ, జిల్లా బీజేవైఎం నాయకులు అచ్చ దయాకర్,జూలూరి మనీష్,మాజీ కౌన్సిలర్ బోడ గోల్య ,సీనియర్ నాయకులు,ముఖ్య నాయకులు,మండల, పట్టణ ప్రధాన కార్యదర్శులు,ఉపాధ్యక్షులు,వివిధ మోర్చాల నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు




## నూకల నరేష్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ మంత్రి సత్యవతి రాథోడ్

**మహబూబాబాద్ జిల్లా సెప్టెంబర్ 23(పి.సి.డబ్ల్యూ న్యూస్ ):**మరిపెడ మండలంలోని పురుషోత్తమాయగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నూకల నరేష్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని నరేష్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన మాజీ మంత్రి శ్రీమతి సత్యవతి రాథోడ్. పాల్గొన్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎంపీ రామసహాయం సురేందర్ రెడ్డి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి,మాజీ మంత్రి, ఎర్రబెల్లి దయాకర్ రావు,మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, వరద రాజేశ్వర్ రావు, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి,నూకల అభినవ్ రెడ్డి,కుడితి మహేందర్ రెడ్డి, నాగూర్ల వెంకటేశ్వర్లు, బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, కొంపెల్లి శ్రీధర్ రెడ్డి,కాలం రవీందర్ రెడ్డి, అంబరీష,ఐలి నరహరి గౌడ్, బోడ శ్రీను, అల్లూరి కిషోర్ వర్మ,నెహ్రూ నాయక్,అఫ్జల్, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, కొంపెల్లి వేణుగోపాల్ రెడ్డి, రామగాని లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నూకల నరేష్ రెడ్డి విగ్రహ ఆవిష్కరణకు హాజరైన బిఆర్ఎస్ జిల్లా నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి

**రాష్ట్ర యూత్ నాయకులు గుగులోతు రవి నాయక్**



**మహబూబాద్, 23 మరిపెడ (పిసిడబ్ల్యూ న్యూస్):** మండలం పురుషోత్తమాయగూడెంలోదివంగత నేత, రాష్ట్ర నాయకులు నూకల నరేష్ రెడ్డి సంవత్సరికం సందర్భంగా వారి వ్యవసాయ క్షేత్రం "ఏరువాక "నందు విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా పూలమాలలు వేసి మహానేతకు నివాళులు అర్పించిన జిల్లా నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి , రాష్ట్ర యూత్ నాయకులు గుగులోత్ రవి నాయక్, సీనియర్ నాయకులు రాజునాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షులు బానోత్ రాము నాయక్, యూత్ అధ్యక్షులు బానోత్ రమేష్, సోషల్ మీడియా ఇంచార్జి మాలోత్ సూర్య నాయక్, తదితరులు పాల్గొనారు.

## జాగ్రత్తలు తీసుకుంటూ దేవీ నవరాత్రులు జరుపుకుందాం

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**




**హన్మకొండ సెప్టెంబర్ 23(పిసిడబ్ల్యు న్యూస్):** దేవి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా మండపాలు ఏర్పాటు చేసేవారు తప్పని సరిగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అన్నారు. పోలీస్ శాఖ మహిళలు బతుకమ్మ ఆడేటువంటి ప్రాంతాల్లో, దుర్గామాత అమ్మవారు ఏర్పాటు చేసిన ప్రాంతాలలో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ, పెట్రోలింగ్, విజబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని వేడుకలు జరిగే అన్ని ప్రాంతాలలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు పోలీసు యంత్రాంగం గట్టి భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ఉత్సవాలు సజావుగా జరిగేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాల ని విజ్ఞప్తి చేశారు. అగ్ని ప్రమాదాలు లేదా ఇతర అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి తగిన ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండి, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అన్ని దుర్గామాత విగ్రహాలను జియో ట్యాగ్ చేయాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా మహిళలు తమ ఇళ్ల ముందు బతుకమ్మ ఆడతారు కాబట్టి బహిరంగ ప్రదేశాలు అవసరమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాట్ల ను చేయాలని సీపీ ఆదేశించారు.

## ప్రజలతో అనుసంధానమే బిజెపి బలానికి మూలం

**బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు**

**నూతనంగా బిజెపి రాష్ట్ర కోశాధికారిగా ఎన్నికైన దేవకి వాసుదేవరావును సన్మానించిన 'వాసవి జర్నలిస్ట్ ఫోరమ్' ప్రతినిధులు**



**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రజలతో అనుసంధానమే బిజెపి బలానికి మూలం అని బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు అన్నారు. నూతనంగా తెలంగాణ బిజెపి రాష్ట్ర కోశాధికారిగా ఎన్నికైన దేవకి వాసుదేవరావును "వాసవి జర్నలిస్ట్ ఫోరమ్" ఖమ్మం జిల్లా నాయకులు మంగళవారం ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వాసుదేవరావు మాట్లాడుతూ.. తెలంగాణలో బిజెపి ఒక బలమైన శక్తిగా అభివృద్ధి చెందుతోందన్నారు. రాబోయే రోజుల్లో ప్రజల ఆశీస్సులతో బిజెపి అధికారాన్ని చేపడుతుందని తెలిపారు. నాకు అప్పగించిన రాష్ట్ర కోశాధికారి బాధ్యతను క్రమశిక్షణ, పారదర్శకతతో నిర్వర్తిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. పార్టీ నిధుల వినియోగంలో పారదర్శకత అత్యంత ముఖ్యం అన్నారు. కార్యకర్తల శ్రమ, ప్రజల సహకారం సమర్థవంతంగా వినియోగించబడేలా నేను కట్టుబడి పని చేస్తానన్నారు. ప్రతి కార్యకర్తకు గౌరవం లభించేలా, పార్టీ క్రమశిక్షణ మరింత బలోపేతం అయ్యేలా కృషి చేస్తానన్నారు. పార్టీ బలోపేతానికి తోడ్పాటు అందించే ప్రతి ఒక్కరు బలమైన స్తంభాలు అన్నారు. మీడియా కూడా ప్రజలకు నిజమైన సమాచారం చేరవేయడంలో ఒక శక్తివంతమైన ఆయుధం అన్నారు. జర్నలిస్టుల సమర్థ సహకారం మాకు ఉండటం ఆనందంగా ఉందని జర్నలిస్ట్ ఫోరమ్ ప్రతినిధులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కొదుమూరి భద్రయ్య, టి. సంతోష్ చక్రవర్తి, నూకల రామచంద్ర మూర్తి, వందనపు సామ్రాట్, వందనపు ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా రెండవసారి ఆటో యూనియన్ అధ్యక్షులుగా వీరన్న



**కురవి సెప్టెంబర్ 23(పి.సి.డబ్ల్యూ న్యూస్):**ఆటో యూనియన్ అధ్యక్షులుగా కట్యాల వీరన్న రెండవసారి ఏకగ్రీవంగా ఆటో యూనియన్ సభ్యులు మంగళవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో అధ్యక్షులుగా ఉన్న సమయంలో ఆటో యూనియన్ కురవి మండల కేంద్రంలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్ని విధాలుగా ఆటో యూనియన్ సభ్యులను ఆదుకోవడం జరిగిందని మరల నన్ను రెండోసారిగా అధ్యక్షులు ఎన్నుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన అన్నారు, అదేవిధంగా ఇప్పుడున్న పరిస్థితులలో ఆటోలు నడపాలంటేనే ఇబ్బందిగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం పరిచారు, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి మహిళలకు ఉచిత బస్సు పెట్టడంతో ఆటోలు గిరాకీ లేదని ఆటోలు నడిపే వారి జీవన విధానం రోజురోజుకి దిగజారి పోతుందని ఆయన వాపోయారు, అదేవిధంగా మండల కేంద్రంలో భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దర్శనం దర్శనానికి వచ్చే భక్తులకు ప్రజలకు మా ఆటో యూనియన్ ద్వారా ఎలాంటి ఇబ్బంది కలిగిన నా దృష్టికి తీసుకురావచ్చు అని ఆయన కోరారు. కార్యదర్శి మాళత్ వీరన్న, ఉపాధ్యక్షులు గుగులోత్ రవి, కోశాధికారి కనిగంటి రాజు, మంగు,ఇస్లావత్ భక్క్య , వీరన్న, చిన్న, బాదవత్ లాలు, భద్రు, సంద వెంకన్న, సళ్ల శ్రీను, కంచం శ్రీను

## ఎస్పీ సార్ యూరియా పంపిణీలో పనితీరు అద్భుతం

**మహబూబాబాద్ జిల్లా, సెప్టెంబర్ 23(పి.సి.డబ్ల్యూ న్యూస్):** యూరియా బస్తాల పంపిణీ మహబూబాబాద్ జిల్లాలో పెను సమస్యగా మారకుండా, రైతులకోసం మీరే స్వయంగా రంగంలోకి దిగి, పూర్తి స్థాయిలో జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని అంతా రైతుల కోసమే పని చేయించి రైతుబాందవుని గా అందించిన మీ సేవలు అభినందనీయం.అంటూ మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ ను డిఎస్ఎఫ్ఐ జాతీయఅధ్యక్షుడు డాక్టర్ వివేక్ ప్రత్యేకంగా అభినందించి, మహబూబాబాద్ జిల్లా రైతాంగం పక్షాన దన్యవాదాలు తెలిపారు.



## నూకల నరేష్ రెడ్డి స్మారక విగ్రహానికి ఘన నివాళులు

**● స్వర్గీయ నూకల నరేష్ రెడ్డి ప్రజాసేవకు తన జీవితాన్ని అర్పించారు**

**● యువతలో స్నేహభవాన్ని పెంపొందించడం, రైతుల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపట్టడం ● ఈ విగ్రహం కేవలం శిల్పం మాత్రమే కాదు, ఆయన జీవితం, పోరాటంప్రజల పట్ల అపారమైన ప్రేమకు ప్రతీక**

**● ప్రభుత్వ విప్. డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రనాయక్**



**మహబూబాద్ జిల్లా, సెప్టెంబర్ 23 (పి.సి.డబ్ల్యూ న్యూస్):** మరిపెడ మండలం, పురుషోత్తమగూడెం ఏరువాక వ్యవసాయ భూమిలో, స్వర్గీయ నరేష్ రెడ్డి మొదటి వర్ధంతి సందర్భం లో ఈ విగ్రహం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్నేహ యూత్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్వి రామచంద్రనాయక్, మాజీ ఎంపీ రామసహాయం సురేంద్రరెడ్డి, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి పాల్గొన్నారు.ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ, స్వర్గీయ నూకల నరేష్ రెడ్డి ప్రజాసేవకు తన జీవితాన్ని అర్పించారని పేర్కొన్నారు. యువతలో సేవాభావాన్ని పెంపొందించడం, రైతుల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపట్టడం ఆయన ప్రధాన లక్ష్యాలు. ఆయన చేసిన ప్రతి పని గ్రామీణ అభివృద్ధికి, సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండేది. ఈ విగ్రహం కేవలం శిల్పం మాత్రమే కాదు, ఆయన జీవితం, పోరాటం ప్రజల పట్ల అపారమైన ప్రేమకు ప్రతీక.కార్యక్రమంలో స్నేహ యూత్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, రైతు సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజలు, యువత మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అందరూ కలసి స్వర్గీయ నూకల నరేష్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## 'హవీలా' పద్యం అచ్చతెలుగులో జాషువా పద్యాన్ని పోలి ఉంటుంది

**విసి ఆచార్య వెలుదండ నిత్యానందరావు**

**'హవీలా' కు తెలుగు విశ్వవిద్యాలయ కీర్తిపురస్కారం**




**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్) :**సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం హైదరాబాద్ వారు 2024 విద్యాసంవత్సరానికి గాను ఖమ్మం జిల్లాకు చెందిన ప్రముఖ కవి, రచయిత పాలపర్తి హవీలాకు పద్యరచన విభాగంలో కీర్తి పురస్కారానికి ఎంపికచేశారు. ఈ పురస్కారాన్ని హైదరాబాద్ లో మంగళవారం జరిగిన కీర్తి పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో శాంతా బయోటెక్ వ్యవస్థాపకులు, పద్మభూషణ్ డాక్టర్ కె.వి వరప్రసాదరెడ్డి, విసి ఆచార్య వెలుదండ నిత్యానందరావు, గణపతిరెడ్డి ఎండి తెలంగాణ విద్య, సంక్షేమ మౌలిక సదుపాయాల కార్పొరేషన్ వారి చేతులమీదుగా హవీలా అందుకున్నారు. ఈ సందర్భంగా విసి నిత్యానందరావు మాట్లాడుతూ.... హవీలా పద్యం అచ్చతెలుగులో జాషువా పద్యాన్ని పోలి ఉంటుందని అంతేకాకుండా పోతన శైలి ఆమె పద్యాలలో ఉట్టిపడుతుందని తెలిపారు. ఇలా మరిన్ని కవితా రచనలు చేసి మరింత ఉన్నతస్థాయికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. హవీలాకు గతంలో మండలి ఫౌండేషన్ వారు ఆమె రచించిన ఆంధ్రయశోభూషణం ఖండకావ్య సంపుటికి రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి పోటీలలో మొదటి బహుమతి అందుకోవడం అభినందనీయం. గుంటూరు సాహితీ సమాఖ్య 2017 లో 'ఉగాది పురస్కారం' అందజేసి సత్కరించింది. ఇవే కాకుండా రావి రంగారావు పురస్కారం, ప్రసన్న భారతి పురస్కారం హవీలా అందుకున్నారని తెలియజేశారు.

# రైతుల కష్టాలు: సమాజానికి అజ్ఞాతమైన బలవంతం

**వాజేడు సెప్టెంబర్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** రైతు అనేది కేవలం ఒక పంటను పండించే వ్యక్తి మాత్రమే కాదుబీ ఆయనే మన సమాజానికి ఆహారానికి జీవం నింపే మూలస్తంభం. కానీ నేటి యువతకు రైతు కష్టం, ఆయన ఎదుర్కొనే దుర్భర పరిస్థితులు, తలనొప్పులను సరిగా అర్థం చేసుకోలేకపోవడం అనేది ఒక వాస్తవం. మన ఊరు, మన నగరం, మన ప్రతి తలుపు వెనుక రైతుల అధికారం, ఆయన త్యాగం, ఆయన అనిశ్చిత భవిష్యత్తు ఉంటుంది.రైతు జీవితం అనేది కష్టాల సముద్రం. వర్షం సరైన సమయంలో రాకపోవడం, పొలం ఆకలిగా ఉండటం, రసాయనాలపై ఆధారపడే వ్యవస్థ, పంట ధరలకు వచ్చే అనిశ్చితి ఇవి రైతును ప్రతి రోజూ ఒక నిప్పులోకి నెట్టేస్తాయి. ఆయన కృషి వలన మనకు ఆహారం అందుతుందిబీ కానీ ఆ కృషి ప్రతిఫలంగా సమాజం నుండి అతి తక్కువ గౌరవం, తక్కువ ఆదాయం మాత్రమే అతడికి లభిస్తుంది.రైతు కష్టం అనేది కేవలం శారీరకంగా కాదు. మానసిక భారమూ, ఆర్థిక భారమూ, సామాజిక భారమూ ఆయన జీవితాన్ని ఎడమ వైపుకు తిప్పేస్తాయి. రైతు తల్లిదండ్రులైన యువత, మరణాలు, రుణపడి పడ్డ పరిస్థితులు, అప్పుల లోతులు ఇవి యువతకు తెలుసు కాబట్టే సమాజం అతని పట్ల తల వ్రోగాలి. కానీ నేటి యువత, స్మార్ట్‌ఫోన్ల, వాహనాల, సులభమైన జీవితంలో మునిగిపోయి, రైతు కష్టాలను, పొలంలో క్షేమం కోసం పనిచేస్తున్న దినసరి త్యాగాన్ని అర్థం చేసుకోలేకపోతున్నారు రైతు విలువను అర్థం చేసుకోవడం అనేది కేవలం ఆయన కష్టాలను గౌరవించడం కాదుబీ అది సమాజానికి పట్ల బాధ్యత, భవిష్యత్తుకు పట్ల కర్తవ్యభావం. ప్రతి వాన, ప్రతి పంట, ప్రతి ఆకుకూర, ప్రతి గింజ,వీటికి వెనుక రైతు రక్తం, కష్టం, నిద్రలేమి, ఆశల పరిమాణం ఉంటుంది.రైతు జీవితం లోతైన కఠినమైన పదాలతో చెప్పాలంటే, అది ఒక నిరంతర పోరాటం, నిరీక్షణ, త్యాగం, మరియు నిరుత్సాహం సమ్మేళనం. వర్షం లేకపోవడం వల్ల పొలాలు పొగమంచులో మునిగినప్పుడు, కసరత్తు చేసిన రైతు క్షోభ, ఆవేదన, దుఃఖం అతని నిత్యమార్గం అవుతుంది. పంట ధరలు క్రిందికి వృద్ధిస్తే, రుణపత్రాలు అతనిని మరింత బంధిస్తాయి. సమాజం అతన్ని గౌరవించకపోవడం ఇది రైతుకు రెండవ ఘాతక యుద్ధం.యువతా! మీరు ఆలోచించాలి: మీరు ప్రతిరోజూ టేబుల్ మీద చూసే అన్నం, ఆకుకూర, పల్లకిలో ఉన్న పండ్లు, వీటికి వెనుక ఉన్న రైతు త్యాగాన్ని మీరు తెలుసుకుంటారా? ఆయన శారీరక శ్రమ, మానసిక తపన, ఆర్థిక రక్షణ కోసం పడే దాహం, విసిగిన వేళలలో తన కుటుంబం కోసం చూపే ఆత్మతపన ఇవి అజ్ఞాతంగా, దయలేకుండా సమాజాన్ని సస్టెంట్ చేస్తాయి.రైతు కష్టం తెలుసుకోవడం, ఆయన విలువ అర్థం చేసుకోవడం, యువత మనసులో సామాజిక బాధ్యత, కృతజ్ఞత, మరియు వినయాన్ని నింపే మూలం. రైతు జీవితంలో కష్టాలను చూసి మనం అర్థం చేసుకోవాల్సినది ఏమిటంటే, నిజమైన ధైర్యం, నిజమైన బలము, నిజమైన సమాజ సేవ అన్నీ పొలాల్లో, గడ్డి మధ్య, ధూళి పూసిన చేతులలో, రాయితీల వయసులోనూ అతి స్వచ్ఛంగా కనబడతాయి.నేటి యువత రైతుల విలువను గుర్తించకపోవడం సమాజానికి ఒక అమూల్య లోటు. అందుకే, ప్రతి యువతీ యువకుడు తన జీవితంలో ఒక రైతుల యొక్క కష్టాన్ని, అతని నిరంతర పోరాటాన్ని గౌరవిస్తూ, ఆ అనుభవాలను ఆత్మానుభూతిగా చేసుకోవాలి. కేవలం పండ్లను కొనడం లేదా వాడుకోవడం కాదు, ఆ కృషి వెనుక ఉన్న వ్యక్తిత్వాన్ని, త్యాగాన్ని, బాధలను అర్థం చేసుకోవడం అత్యంత అవసరం.సారాంశం: రైతు కష్టం అనేది కేవలం శారీరక కష్టం కాదుబీ అది మానసిక, ఆర్థిక, సామాజిక సమగ్ర బాధ. సమాజం వలన కనిపించని, నిర్లక్ష్యమయిన, కానీ అత్యంత ముఖ్యమైన ఈ జీవన సమరాన్ని నేటి యువత అర్థం చేసుకోవాలి. ఆయన త్యాగం గౌరవం, ఆయన బాధలకు సహానుభూతి, ఆయన సేవకు కృతజ్ఞత ఇవి యువతలో నిజమైన సామాజిక బాధ్యతను, నిజమైన మానవీయతను పుట్టిస్తాయి.



– వార్త రచయిత జనగాం ప్రసాద్ రావు (పూసూరు)ఫోన్: 76720 82695

# ప్రకృతిని పూజించే గొప్ప పండుగ బతుకమ్మ

● జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ● కలెక్టరేట్‌లో నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దంపతులు










**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీకగా నిర్వహించే బతుకమ్మ, ప్రకృతిని పూజించే గొప్ప పండుగ అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మూడవ రోజు మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లో వైద్యశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డితో కలిసి పాల్గొన్నారు.బతుకమ్మ వేడుకలలో కలెక్టర్ సతీమణితో కలిసి ప్రత్యేకంగా పూజలు చేశారు. కలెక్టరేట్లోని వివిధ శాఖలలో ఉన్న మహిళలంతా కలిసికట్టుగా పాల్గొన్నారు. కలెక్టరే ట్ ఆవరణలో బతుకమ్మలను పేర్చి వాటి చుట్టూ తిరుగుతూ 'బతుకమ్మ, బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో....' అంటూ ఆట, పాటలతో సందడి చేసిన మహిళలు, ఉద్యోగులతో కలిసి జిల్లా కలెక్టర్ కలిసి ఆడి వారిని ఉత్తేజపరిచారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా నిర్వహించుకుంటున్న బతుకమ్మ పండుగలో తొమ్మిది రోజులు రకరకాలుగా గౌరమ్మను కొలుచుకొంటూ, కలిసి కట్టుగా అందరూ ఒకేచోట చేరి ఆడుతూ, పాడుతూ బతుకమ్మను పూజించుకొంటారని అన్నారు. మహిళా ప్రాంగణం విద్యార్థినులు, వైద్యశాఖ ఉద్యోగినులు, సిబ్బంది, అందరూ పాల్గొని గౌరమ్మను కొలిచి ఆట, పాటలతో సందడి చేసారు.

# గురుకుల విద్యార్థుల ఆరోగ్యాలపై నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు...

● టిజిపిఏ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు).




**కరీంనగర్ జిల్లా,సెప్టెంబర్23(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం దేవంపల్లి గ్రామంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థలో చదువుతున్నటువంటి విద్యార్థుల ఆరోగ్యాల పట్ల నిర్లక్ష్యం చేస్తూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ (టిజిపిఏ) రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ ప్రభు మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్లరి ముద్దుగా కనిపించుకొని తల్లిదండ్రులు వారి పిల్లలను మంచి భవిష్యత్తు కోసం గురుకులాలకు చదువుకోవడానికి పంపిస్తే చదువు దేవుడెరుగు కానీ వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన సుజాత తిరుపతి లకు మొదటి కుమారుడు అయినటువంటి అఖిలేష్ నాయక్ ఆరోవ తరగతి ఈ సెక్షన్లో చదువుతున్నారని ఆ విద్యార్థికి గత కొన్ని రోజులుగా క్యాబిస్ (గజ్జి) వంటి వ్యాధి సోకడంతో బాధపడుతున్న క్రమంలో హెల్త్ సూపర్వైజర్ నిర్లక్ష్యంతో ప్రాణాపాయ స్థితిలోకి వెళ్లారని తన తండ్రి తెలిపారని ఆవేదన వ్యక్తం చేశారు. కుమారుడు అనారోగ్యానికి గురయ్యాడని ఫోన్లో తెలపడంతో పాఠశాల గేటు వద్ద ఉండి ప్రిన్సిపల్ ఫోన్ చేయగా నీకు ఎందుకు ఫోన్ చేశాడంట ప్రవర్తించి అనారోగ్యంతో ఉన్న తమ కుమారుడిని పంపించకపోవడం వల్ల ఈ దుస్థితి ఎదురైందని ఆవేదన వ్యక్తం చేశారు, దసరా సెలవులు ఇవ్వడంతో తమ కుమారుని ఆరోగ్య పరిస్థితి చూడగా ఆవేదనతో పుట్టావాటిగా కరీంనగర్లోని ప్రైవేట్ హాస్పిటల్ కు తీసుకువెళ్లి వేలాది రూపాయలు వెచ్చించి చికిత్స చేస్తున్నామని తెలిపారు.హెల్త్ సూపర్వైజర్ వుమెన్ (మహిళా ) కావడంతో విద్యార్థులు తమకు ఉన్నటువంటి వ్యాధులను చెప్పలేక /చూపించలేక పోయారని తెలిపారు, విద్యార్థులు (బాలుర) విద్యాలయంలో ఉమెన్ (మహిళా) హెల్త్ సూపర్వైజర్ ఉండడం సరికాదని తెలిపారు, వారిని వెంటనే తొలగించి మెన్ (పురుషులు) సూపర్వైజర్ ను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు, గతంలో విద్యార్థులు అనారోగ్య బారిన పడిన వెంటనే హెడ్ ఆఫీస్ లో మనీషియ హెల్ప్ డెస్క్ ఉండేదని పట్టి హెల్ప్ డెస్క్ ను నేటి ప్రభుత్వం తొలగించడం వల్ల పిల్లలు అనారోగ్య పాలన అవుతూ ప్రాణాలను కోల్పోతున్నారని మండిపడ్డారు, తల్లిదండ్రులు తమ పిల్లలను బంగారు భవిష్యత్తు కోసం గురుకులాలకు పంపిస్తే వారికి రక్షణ కరువైందని తల్లిదండ్రులు టి జి పి ఏ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు)కు తెలిపారని, గురుకుల తల్లిదండ్రులపై దురుసుగా ప్రవర్తిస్తున్నారని తమకు ఫిర్యాదులు వచ్చాయని మండిపడ్డారు, ఇలాంటి వాటిపై అధికారులు ఉపాధ్యాయులు తీర్మారకుంటే వారికి తగిన బుద్ధి చెబుదామని తెలిపారు.విద్యార్థులకు సౌకర్యాలు కల్పించకుండా స్లీపింగ్, సానిటేషన్, వాటర్ ట్యాంక్ పరిశుభ్రత, ఆర్వో ప్లాంట్ శుభ్రం చేయకపోవడం, పౌష్టిక ఆహారం అందక విద్యార్థుల ఆరోగ్యాలను నిర్లక్ష్యం చేస్తూ ప్రశ్నించిన తల్లిదండ్రులపై నియంతగా వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు/ ఉపాధ్యాయులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు,రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గురుకులాలలో విద్యార్థినీ విద్యార్థులు అనేకమైన సమస్యలు ఎదుర్కొం టున్నారని పేర్కొన్నారు,సంక్షేమ శాఖ మంత్రి వడ్లూరి లక్ష్మణ్ కుమార్ విచారణ జరిపి నిర్లక్ష్యం చేసిన అధికారులు ఉపాధ్యాయులపై చర్యలు చేపడుతూ, విద్యార్థుల అనుకుంటున్న సమస్యల పరిష్కారం చేయ తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ (టిజిపిఏ) ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం..!

● ప్రజా సమస్యల పరిష్కారంకై పోరాడుదాం!! - పోటు రంగారావు

● సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి




**గోదావరిఖని,సెప్టెంబర్23(పీసీడబ్ల్యూ న్యూస్):** సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఆధ్వర్యంలో అంతర్గాం మండలం పెద్దంపేట గ్రామంలో ఉమ్మడి జిల్లా సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా (సిపిఐ ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు గారు పాల్గొని మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ నాయకత్వంలో హిందూత్వ ఫాసిస్ట్ శక్తులు కార్పొరేట్ల పూర్తి మద్దతుతో దూకుడుగా ముందుకు సాగుతున్న కాలం. అలాగే, ఇది కార్మికవర్గం, రైతులు, మహిళలు, విద్యార్థులు, యువత, జర్నలిస్టులు, ముస్లింలు, క్రైస్తవులు, గిరిజనులు, దళితులు మరియు ఇతర అణగారిన వర్గాల పోరాటం మరియు ప్రతిఘటనల కాలం. ఈ కాలంలో, ట్రంప్ పరిపాలన యొక్క ఏకపక్ష సుంకాల దాడి చేస్తున్న కాలం. భారతదేశం-పాకిస్తాన్ యుద్ధాన్ని ముగించడంలో కీలక వ్యక్తిగా డోనాల్డ్ ట్రంప్ పదేపదే చెప్పుకుంటున్న సమయంలో, ప్రజలకు "విశ్వ గురువు"గా భావించే "ప్రపంచంలోని 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ" బలం గురించి చెప్పుకునే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లేదా ఆయన మంత్రివర్గం ట్రంప్ యొక్క వాదనలను బహిరంగంగా తిరస్కరించలేదు కార్పోరేట్లకు దోచి పెట్టడానికే పత్తి పై 11% శాతం దిగుమతి పన్నుతగ్గింపు చేశారని, పత్తి రైతుల పుట్టికి ముంచడానికే కేంద్రం కుట్రపూరితంగా పత్తి పంటపై దిగుమతి పన్ను తగ్గించారని తీవ్రంగా విమర్శించారు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రైతులకు యూరియా అందించటంలో విఫలమైందని, వెంటనే రైతులకు సరిపడా యూరియా అందించాలని, విదేశాల నుండి దిగుమతి చేసుకున్న పత్తికి తగ్గించిన సుంకాలు పెంచాలని, వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం వెంటనే రైతులకు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, మొక్కజొన్న పంట చేతుకోచ్చింది అని ఇప్పటికి కూడా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక పోవడం సిగ్గుచేటు అన్నారు. వెంటనే మొక్కజొన్నకు మద్దత్తు ధర ప్రకటించి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి కొనుగోలు చేయాలి అని ఆయన డిమాండ్ చేశారు. వర్షాలకు జిల్లాలో అనేక చోట్ల పంటలు నీటిపాలు అయ్యాయని నష్టపోయిన రైతులను తక్షణం ఆదుకోవాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం ప్రజా సమస్యల పరిష్కారంతో పోరాడుదాం అని పిలుపునిచ్చారు ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ కె.రమ, నందిరామయ్య, ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్, సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు తోకల రమేష్, గుమ్మడి వెంకన్న, ఈసంపల్లి రాజేందర్, గొల్లపల్లి చంద్రయ్య, మార్త రాములు పుల్లూరి నాగభూషణం, పెండ్యాల రమేష్, గూడూరి వైకుంఠం మార్త రాములు, జిందం రామ్ ప్రసాద్, కోడిపుంజుల లక్ష్మి, కట్ట తేజేశ్వర్, బుసిపాక దేవయ్య, చిలుక రాజు, కలువల రాయమల్లు, పెండ్యాల ఓదెలు, మార్త రాధ, రామస్వామి నంబయ్య తదితరులతోపాటు 100 మంది సభ్యులు పాల్గొన్నారు.

# ఐక్యతతోనే కార్మికుల సమస్యలకు పరిష్కారం: పెద్దారపు రమేష్



## ఐరన్ హార్డ్ వేర్ అండ్ ప్లైవుడ్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఏర్పాటు

**నర్సంపేట సెప్టెంబర్ 23,(పీసీడబ్ల్యూ న్యూస్):** సమస్యలతో సతమతమవుతున్న కార్మిక వర్గం సమస్యలు పరిష్కారం కావాలంటే ఐక్యత ఏకైక మార్గమని నర్సంపేట ఐరన్ హార్డ్ వేర్ అండ్ ప్లైవుడ్ వర్కర్స్ యూనియన్ (ఏ ఐ సి టి యు) గౌరవ అధ్యక్షుడు పెద్దారపు రమేష్ అన్నారు. నర్సంపేట పట్టణంలో ఐరన్, హార్డ్వేర్, ప్లైవుడ్ షాపుల్లో పనిచేసే కార్మికుల సంయుక్త సమావేశం పాశం రాజిరెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సంఘ గౌరవాధ్యక్షులు పెద్దారపు రమేష్ మాట్లాడుతూ ఉత్పత్తిలో కీలక భూమిక పోషించే కార్మిక వర్గం తమ హక్కుల కోసం ఐక్యంగా నిలబడి కలబడితే తప్ప తమ హక్కులను సమస్యలను పరిష్కరించుకోలేరని ఇది చరిత్ర నిరూపించే సత్యమని ఆ దిశలో వివిధ షాపుల్లో పనిచేసే కార్మికులు సంఘటితంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు బాధ్యతలను హక్కులను స్వీకరించి ఐక్యతను చాటుకు సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. ఏఐసిటియు జిల్లా కోశాధికారి ఎండి మాషూక్ మాట్లాడుతూ శ్రమ దోపిడీకి గురవుతున్న కార్మిక వర్గానికి అఖిలభారత కార్మిక సంఘాల వేదిక ఏఐసిటియుఅండగా నిలబడి ఉద్యమిస్తుందని తెలిపారు. అనంతరం నర్సంపేట ఐరన్ హార్డ్ వేర్ అండ్ ప్లైవుడ్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా పెద్దారపు రమేష్ అధ్యక్షులుగా పాశం రాజిరెడ్డి ఉపాధ్యక్షులుగా ముత్యాల భద్రయ్య ప్రధాన కార్యదర్శిగా కుడుతాళ రాజు కోశాధికారిగా సముద్రాల అశోక్ సహాయ కార్యదర్శిగా చింతల శ్రీనివాస్ రెడ్డి గౌరవ సలహాదారులుగా మహమ్మద్ మసూక్ కార్యవర్గ సభ్యులుగా దూదే మల్లయ్య మాదాటి మనీ రాసమల్ల కృష్ణమాచారి పోతబోయిన శ్రావణ్ సంగేపు శ్రావణ్ పి వాసు కె శ్రీను తదితలతో పాటు కార్మికులు పాల్గొన్నారు.

# పాఠశాలలో పిల్లలకు సమగ్ర విద్య అందించడమే లక్ష్యం: జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**నిర్దేశిత లక్ష్యం మేరకు ఎఫ్.ఎల్.ఎన్. తనిఖీలు వంద శాతం పూర్తి చేయాలి**

**డిసెంబర్ చివరి నాటికి ఎఫ్.ఎల్.ఎన్. లో గణనీయమైన మార్పు సాధించాలి**

**విద్యా శాఖపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** పాఠశాలలో పిల్లలకు సమగ్ర విద్య అందించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు పని చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో విద్యాశాఖపై సంబంధిత అధికారులతో మంగళవారం సమీక్షించి ఎఫ్.ఎల్.ఎన్., ఆధార్, అపార్ అప్డేషన్, ఎఫ్.ఆర్.ఎస్., భవిత సెంటర్, మధ్యాహ్న భోజనం, తదితర అంశాలపై కలెక్టర్ చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత కల్పించిందని, పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనతో పాటు విద్యార్థులకు అందుతున్న విద్యా ప్రమాణాలపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని కలెక్టర్ తెలిపారు. ఎఫ్.ఆర్.ఎస్ అమలులో ఖమ్మం జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని, దీనికి కృషి చేసిన అధికారులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. మన జిల్లాలో 90 శాతం ఎఫ్.ఆర్.ఎస్. హాజరు నమోదు జరిగేలా కృషి చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఎఫ్.ఆర్.ఎస్. అమలులో జాబితాలో క్రింది నుంచి ఉన్న పది కాంప్లెక్స్ సి.ఆర్.పి. లకు షోకాజ్ నోటీసు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రాథమిక విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందించేందుకు చేపట్టిన ఎఫ్.ఎల్.ఎన్. కార్యక్రమం పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. ఎం.ఈ.ఓ, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ వారి పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేస్తూ ఎఫ్.ఎల్.ఎన్. కార్యక్రమం అమలు పరిశీలించాలని అన్నారు. దసరా తర్వాత ప్రతి వారం డి.ఈ.ఓ. ఆధ్వర్యంలో 4, సమగ్ర శిక్ష క్వాలిటీ కో-ఆర్డినేటర్, ఎం.ఈ.ఓ ల ఆధ్వర్యంలో 6, కాంప్లెక్స్ హెచ్.ఎం. పరిధిలో 5 పాఠశాల లను సందర్శించి ఎఫ్.ఎల్.ఎన్ అమలు తప్పనిసరిగా తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో ఉన్న విద్యార్థులకు సమగ్రమైన విద్య అందించడమే లక్ష్యంగా పని చేయాలని అన్నారు. ఉపాధ్యాయులు ప్రణాళిక బద్ధంగా పనిచేస్తూ డిసెంబర్ చివరి నాటికి ఖమ్మం జిల్లా విద్యార్థుల ఎఫ్.ఎల్.ఎన్. మరింత మెరుగయ్యేలా చూడాలని అన్నారు. ప్రతి అధికారి ముందస్తు షెడ్యూల్ నిర్దేశించుకొని ఎఫ్.ఎల్.ఎన్. తనిఖీలు చేపట్టాలని అన్నారు. ప్రస్తుతం ఎఫ్.ఎల్.ఎన్. తనిఖీలలో జాబితాలో క్రింద నుంచి ఉన్న ఐదు మండలాలు వచ్చే సమావేశం నాటికి ఇంప్రూవ్ కావాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నెల రోజుల లోపు 100 శాతం తప్పనిసరిగా ఆధార్ కార్డు, అపార్, కుల ధృవీకరణ పత్రం, బర్త్ సర్టిఫికెట్ ఉండాలని, దీనికి అనుగుణంగా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, మండలాల్లో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. 3 నుంచి 6 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలకు నేర్పే అంశాలు జీవితాంతం చాలా ఉపయోగపడతాయని చాలా స్టడీస్ చెప్తున్నాయని అన్నారు. ప్రభుత్వం ఖమ్మం జిల్లాలో 28 అంగన్వాడీ కేంద్రాలను ప్రి ప్రైమరీ విద్య వ్యవస్థ ఏర్పాటుకు నిధులు మంజూరు చేసిందని, దసరా సెలవులో అవసరమైన మరమ్మత్తు పనులు పూర్తి చేసిన తర్వాత పండుగ వాతావరణంలో ప్రీ ప్రైమరీ విద్యాసంస్థలను ప్రారంభోత్సవం చేయాలని అన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో నియమించే ఆయాల ఎంపిక పారదర్శకంగా జరగాలని అన్నారు. వర్క్ అడ్జెస్ట్ మెంట్ ప్రకారం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఉపాధ్యాయులు సంబంధిత పాఠశాలలో తప్పనిసరిగా రిపోర్ట్ చేయాలని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో మరమ్మత్తుకు గురైన కంప్యూటర్ లను బాగు చేయించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పీఎం పోషన్ మధ్యాహ్న భోజనం పథకం క్రింద ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే ప్రతి విద్యార్థికి నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు. జిల్లాలో ఫుడ్ సేఫ్టీ అధికారులు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం మధ్యాహ్న భోజనం పరిశీలించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు 4 హౌస్ గా విభజించి వారి మధ్య క్రీడల్లో మంచి ఆరోగ్యకరమైన పోటీ ఉండేలా చూడాలని అన్నారు. పాఠశాలలకు చేరిన రెండవ జత ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ వివరాలు ఆన్లైన్ లో అప్డేట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మార్చి నాటికి వంద శాతం డైట్ భవనం నిర్మాణ పూర్తి చేయాలని అన్నారు. 20 భవిత సెంటర్ లలో చేపట్టిన మరమ్మత్తు పనులు అక్టోబర్ 15 నాటికి పూర్తి చేయాలని, ఈ పనులను మండల విద్యాశాఖ అధికారులు దగ్గర ఉండి పనులు చేయించాలని అన్నారు. దసరా సెలవుల తర్వాత 'ఎవరీ చైల్డ్ రీడ్స్' పేరిట 30 రోజుల పాటు ప్రత్యేక క్యాంపెయిన్ చేపట్టాలని, 1 నుంచి 5వ తరగతి చదివే పిల్లలకు ప్రతి రోజు ఒక గంట సమయం రీడింగ్ స్కిల్ పెరిగేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, విద్యాశాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, ఎంఈఓలు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ లు, మండల నోడల్ అధికారులు, సి.ఆర్.పి.లు, ఎం.ఐ.ఎస్. కో-ఆర్డినేటర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డెబ్బై తొమ్మిదవ స్వాతంత్ర్య భారతంలో దళితులకు ఇంక కుల వివక్షతన

**అర్ధరాత్రి స్వాతంత్ర్య ఫలాలు.. అందరిక కొందరికా!**

**జగిత్యాల తహసీల్దారు కార్యాలయంలో దళిత మహిళ ఉద్యోగికి అంటరానితనం!**

**నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలి!**

**చుంచు రాజేందర్ డిబిఎఫ్ రాష్ట ఉపాధ్యక్షులు!**



**హన్మకొండ సెప్టెంబర్ 23(పిసిడబ్ల్యూ న్యూస్):** భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి డెబ్బై తొమ్మిది సంవత్సరాలు పూర్తి అయిన నేటికి దళితులపై దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, అత్యాచారా లు, లైంగికంగా వేధింపులకు దళిత జాతి గురౌతుందని, నూతనంగా ఎన్నికైన జిపివో లతో సమావేశం ఏర్పాటు చేసిన అనంతరం దళిత మహిళ అటెండర్ తో టి తెప్పించగ అందరికీ ఇచ్చిన తర్వాత తాను తాగగా నీవు మాకంటే ముందుగా టీ తాగుతావ అని తోటి మహిళ ఉద్యోగస్తులు మొత్తం టీ ని పారబోసి మేము ఎక్కువ కులం వారిమి, నీవు ఎంత నీ బ్రతుక ఎంత అని అవహేళన చేస్తూ, దళిత మహిళ అటెండర్ ను కులం పేరుతో దూషించడం సభ్య సమాజం తల దించు కోవాలని, అర్ధరాత్రి స్వాతంత్ర్య ఫలాలు అందిరికా కొందరికా అని, పని చేసిన చోట కుల వివక్షతకు గురి చేసిన మహిళ ఉద్యోగులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసి, కఠినంగా శిక్షించాలని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని, పోలీసు యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు. భారతరత్న ప్రపంచ మేధావి భారత దేశానికి రాజ్యాంగం అందించి డెబ్బై అయిదు సంవత్సరాలు అవుతున్న నేటికీ దళితులను మనిషి లాగా ఈ రాజ్యాం చూడ నిరాకరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుంటూ మోస గిస్తుందని చుంచు రాజేందర్ అన్నారు రాజ్యాంగంలో మనుషులందరూ సమానమని, కులాన్ని కుకటి వేళ్ళతో పెకిలియ్యాలని ఉద్యమించిన మహాను భావుడు అంబేద్కర్ అని కొనియాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి చట్టాన్ని పకడ్బందీగా అమలు జరిపి దళిత, గిరిజనుల హక్కులను కాపాడలన్నారు.

# 28న చలో మానుకోట లంబాడి రిజర్వేషన్ సభను విజయవంతం చేయాలి

**లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్**



**నర్సంపేట సెప్టెంబర్ 23(పిసీడబ్ల్యూ న్యూస్):** 28న చలో మానుకోట లంబాడి రిజర్వేషన్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించే సభను విజయవంతం చేయాలని తేజావత్ వాసు నాయక్ లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిలుపు నిచ్చారు. లంబాడి ఆదివాసి కులాల మధ్య చిచ్చు పెడు తున్న తెల్ల వెంకటరావు సోయం బాబురావు సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్ను తక్షణమే వెనక్కి తీసుకోవాలని లేదంటే లంబాడీల అగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరిస్తున్నాం లంబాడీలు రాజ్యాంగబద్ధంగానే పార్లమెంటులో చట్టం ద్వారా రాష్ట్రపతి ఆమోదంతో జీవో ద్వారా ఈ రాష్ట్రంలో లంబాడీలు ఎస్టీ హెూదాను కలిగి ఉన్నారు. దీనిని వక్రీకరిస్తే ఊరుకునేది లేదని హెచ్చరిస్తున్నాం అందుకే భారతదేశంలోని అతిపెద్ద పార్లమెంట్ కేంద్రమైన మహబూబాబాద్ ను ఎంచుకొని వేలాది మందితో మేమేందో మా సత్తా యందు చూపిస్తామని తెలియజేస్తున్నాం అందుకే లంబాడీలు ఈ సభను విజయవంతం చేయడానికి తండాల నుంచి తండోపతండాలుగా చీమలదండు లెక్క మానుకోట జిల్లాలో జరిగే జాతి అస్తిత్వ పోరాటంలో అందరు భాగస్వాములు కావాలని సభను విజయవంతం చేయాలని ఈ సభతో కేంద్ర ప్రభుత్వం కళ్ళు తెరవాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు.

# నెలవారి క్రైమ్ల సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ

**● వర్టికల్ విభాగంలో మెరుగైన పనితీరు.. ● ప్రతి కేసులో నాణ్యమైన ధర్యాప్తును చేయాలి. ● పెండింగ్ కేసులు ఛేదనకు, ఎబ్.బి.డబ్ల్యూ ఎగ్జిక్యూషన్ కు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలి ● ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెంటర్ సేవలను వినియోగించుకొని, ఇన్వెస్టిగేషన్లో మెళకువలు నేర్చుకోవాలి ● డైల్ -100 కాల్స్‌కు త్వరిత గతిన స్పందించాలి ● మన చుట్టూ జరుగుతున్న వివిధ రకాల ఆన్లైన్ మోసాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలి. ● సిబ్బందికి వారాంతపు సెలవు ను అమలుపరచండి. ● మంత్లీ క్రైమ్ రివ్యు మీటింగ్ లో భాగంగా అధికారులకు పలు సూచనలు. ● జిల్లా ఎస్పీ. పరితోష్ పంకజ్ ఐపియస్**




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** మంత్లీ క్రైమ్ రివ్యు మీటింగ్ లో భాగంగా మంగళవారం నాడు సంగారెడ్డి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా పోలీసు అధికారులతో నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో పోలీసుల పనితీరుపై ప్రజాబిప్రాయ సేకరణ (పౌర సేవలు, పర్యవేక్షణ), దర్యాప్తు సామర్థ్యాన్ని పెంచేందుకు సాంకేతికత వినియోగం వంటి 2-వర్టికల్ విభాగాలలో సంగారెడ్డి జిల్లా మెరుగైన ప్రదర్శన చూపడం జరిగిందని, అందుకు కృషి చేసిన జిల్లా పోలీసు అధికారులను, సిబ్బంది ఎస్పీ అభినందించారు. ఇదే ఉత్సాహం మునుముందు కూడా కొనసాగించి, అన్ని వర్టికల్ విభాగాలలో జిల్లాను ముందు వరుసలో నిలపాలని సూచించడం జరిగింది. అండర్-ఇన్వెస్టిగేషన్లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్, మిస్సింగ్ మరియు ఎబ్.బి.డబ్ల్యూ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇన్వెస్టిగేషన్ లో వేగం పెంచాలని, ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించడం జరిగింది. ఇన్వెస్టిగేషన్లో ఏవైనా సందేహాలు ఉంటే ఇన్వెస్టిగేషన్ సపోర్ట్ సెంటర్ సేవలను వినియోగించుకొని, నివృత్తి చేసుకోవాలని అన్నారు. లాంగ్ పెండింగ్ కేసులు, ఎన్.బి.డబ్ల్యూ ఎగ్జిక్యూషన్ కొరకు సబ్-డివిజన్ పరిదిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పెండెన్సీ తగ్గించాలన్నారు. ఎస్.హెచ్.ఓ లు తమ ఏరియాలో గల ప్రతి గ్రామాన్ని సందర్శించి, ఆయా ప్రాంతాలలో గల సమస్యలను తెలుసుకోవాలని అన్నారు. విలేజ్ పోలీసు అధికారులు తమకు కేటాయించిన గ్రామలపై పూర్తి అవగాహన కలిగి, ముందస్తు సమాచారాన్ని సేకరించాలని, రౌడీ షీటర్స్, సస్పెక్ట్ ల కదలికలై నిఘా ఉంచాలని అన్నారు. బ్లాకోల్ట్స్, నైట్ పెట్రోలింగ్ సిబ్బంది "ఫింగర్ప్రింట్ డివైస్" లను వినియోగిస్తూ.. అనుమానాస్పద వ్యక్తుల ఫింగర్ ప్రింట్స్ సేకరించాలన్నారు. ఆన్లైన్ మోసాలపై సోషల్ మీడియా, పబ్లిక్ అడ్రెస్సింగ్ సిస్టమ్ ద్వారా మరియు కమ్యూనిటి పోలిసింగ్ ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. గుర్తు తెలియని నెంబర్ల నుండి కాల్స్, వీడియో కాల్స్ చేస్తూ, పోలీస్ అధికారులం అంటే నమ్మరాదని, డిజిటల్ అరెస్ట్ లు ఉండవని గుర్తించాలన్నారు. ఆన్లైన్ లో అపరిచితులతో పరిచయాలకు దూరంగా ఉండాలని ఆన్లైన్ మోసాల గురించి అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆన్లైన్ మోసాలకు గురి అయినట్లైతే మొదటి గంట (Golden Hour) లోపు 1930కు కాల్ చేసి లేదా యన్.సి.ఆర్.పి. https://www.cybercrime.gov.in/ పోర్టల్ నందు నమోదు ఫిర్యాదు నమోదు చేయాలని అన్నారు. సిసి కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ అన్నీ కుల మతాలకు చెందిన పవిత్ర స్థలాలలో మరియు పరిశ్రమలలో తదితర ముఖ్యమైన ప్రాంతాలలో కమ్మునిటీ సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా, ఇంటి రక్షణకై ఏర్పాటు చేసుకున్న సిసి కెమెరాలలో ప్రజలకు ఉపయోగపడే, వీధి రోడ్డుకు ఉన్న కెమెరాలను నేను సైతం కెమెరాలుగా జియో ట్యాగ్ చేయించే విధంగా వివిధ సంఘాల పెద్దలకు అవగాహన కల్పించాలని యస్.హెచ్.ఒ లకు సూచనలు చేశారు. అనంతరం యస్.హెచ్.ఓ వాహనాలను తనిఖీ చేస్తూ. ప్రతి వెహికిల్ ను రెగ్యులర్ సర్వీస్ చేయిస్తూ, ఎలాంటి రిపేర్స్ లేకుండా పూర్తి కండిషన్ లో ఉండే విధంగా చూసుకోవాలని డ్రైవరులకు సూచించారు. ఈ వాహనాల తనిఖీలలో ఎఆర్ డియస్పీ నరేందర్, వెహికిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, అడ్మిన్ ఆర్.ఐ. రామారావ్ ఉన్నారు. వివిధ విభాగాలల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులను, సిబ్బందిని ఎస్పీ గారు అభినందించి, రివార్డ్ లు, అప్రిసియేషన్ లను అందజేశారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ సిహెచ్.రఘునందన్ రావ్, డియస్పిలు సత్యయ్య గౌడ్, ప్రభాకర్, వెంకట్ రెడ్డి, సైదా నాయక్, సురేందర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, ఇన్స్పెక్టర్స్ రమేష్, కిరణ్ కుమార్, నాగేశ్వర్ రావ్, సదా నాగరాజు, ప్రవీణ్ రెడ్డి, నాగేశ్వర్ రావ్, రవి, జిల్లా ఇన్స్పెక్టర్స్, సబ్ఇన్స్పెక్టర్స్, పాల్గొన్నారు.

# వేతనాలు ఇవ్వకుంటే మా కడుపుకు తిండి ఎలా, పని చేయడం ఎట్లా...?

**కాంట్రాక్ట్ వ్యవస్థ పూర్తిగా రద్దు చేసి ప్రభుత్వం ద్వారా కార్మికులకు వేతనాలు ఇవ్వాలి**

**కార్మికులకు వేతనాలు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వివరిస్తున్న కాంట్రాక్టర్ల పైన చర్య తీసుకోవాలి**

**కార్మికులకు పెండింగ్‌లో ఉన్న మూడు నెలల వేతనాలు ఇవ్వాలి.**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** కార్మికులకు వేతనాలు ఇవ్వకుంటే ఎం తిని పని చేయాలి అని ఆవేదనతో సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ హాస్పిటల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు గత 3 నెలల నుండి పెండింగ్లో ఉన్న వేతనాలు ఇవ్వకుండా, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్ల పైన చర్య తీసుకుని వాళ్ళ కాంట్రాక్ట్ ను రద్దు చేయాలని తెలంగాణ సిఐటియు మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం,యాదగిరి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక డిసిహెచ్ఎస్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం డి సి హెచ్ ఎస్ డాక్టర్ షరీఫ్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం యాదగిరి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు గత 3 నెలల నుండి వేతనాలు రాక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. కార్మికులు వేతనాలు అడిగితే కాంట్రాక్టర్లు బెదిరింపులకు దిగుతున్నారని ఆయన అన్నారు. కార్మికులపై బెదిరింపులకు దిగుతున్న కాంట్రాక్టర్ల పైన చర్య తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులకు వేతనాలు రాక పోవడంతో అనేక ఇబ్బందులు పడాల్సినటువంటి పరిస్థితిలు ఏర్పడుతున్నాయి అని అన్నారు. పండుగలు వస్తున్న వేతనాలు ఇవ్వకపోవడం ఏంటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్లకు ఎన్నిసార్లు వేతనాలు అడిగినా ఇచ్చే పరిస్థితి లేదని ఖరాకండిగా అంటున్నారు. ఇదేం పద్ధతి అని అన్నారు. ఈ ఉపాధి మీదనే ఆధారపడి జీవిస్తున్న కార్మిక కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు. కార్మికులకు వేతనాలు ఇవ్వకుంటే భవిష్యత్తులో విధులు బహిష్కరించి పోరాటం నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. కార్మికులకు వేతనాలు రాక అప్పుల పాలు అవుతున్నారని అన్నారు. కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కూడా లేదన్నారు. జహీరాబాద్ 2, సదాశివపేట 3, కోహిర్ 3, మిర్జాపూర్ 3 ఈ హాస్పిటల్ లో పనిచేస్తున్న కార్మికులకు ఇప్పటివరకు మూడు నెలలు అవుతున్న కార్మికులకు వేతనాలు ఇవ్వలేదని ఆయన అన్నారు. హాస్పిటల్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు పెండింగ్ లో ఉన్న 3 నెలల వేతనాలు ఇవ్వాలని ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం అమలు చేయాలని వేతనాలు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్ట్ వ్యవస్థను పూర్తిగా రద్దు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశాడు. లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు శోభా, యాదగిరి, రమాదేవి, యాదగిరి, సదానందం, లక్ష్మణ్, సునీత, సుజాత, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు



# బతుకమ్మ పండుగ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే జిఎంఆర్





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువు కట్టపై ఈనెల 29వ తేదీ సోమవారం సాయంత్రం నిర్వహించబోయే సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తిస్థాయి ఏర్పాట్లు చేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఉదయం జిహెచ్ఎంసి అధికారులతో కలిసి సాకి చెరువు కట్టపై బతుకమ్మ పండగ ఏర్పాట్లను ఆయన స్వయంగా పరిశీలించారు. ప్రతి సంవత్సరంలాగానే ఈసారి తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా కార్యక్రమాలతోపాటు. ప్రముఖ జానపద సినీ గేయ కళాకారులచే సంస్కృతిక విభావరి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉత్తమ బతుకమ్మలకు బహుమతులు ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. బతుకమ్మ ఘాటు వద్ద మహిళలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జిహెచ్ఎంసి సిబ్బందితోపాటు గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంటారని తెలిపారు. విద్యుత్ దీపాలు, తాగునీరు, అత్యవసర వైద్య సిబ్బందితో పాటు పోలీసు సిబ్బంది విధుల్లో ఉంటారని తెలిపారు. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై బతుకమ్మ పండుగను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం ఈఈ సురేష్, డి ఈ కృష్ణవేణి, ఏ ఈ శివ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# బాణసంచా దుకాణాల అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవాలి: పోలీస్ కమిషనర్



**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం కమిషనరేట్ పరిధిలో బాణసంచా దుకాణాలు పెట్టుకోదలచిన వ్యాపారులు సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 01 తేది సాయంత్రం లోపు ఆయా డివిజన్ పరిధిలోని ఏసీపీ (అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్) కార్యాలయాల్లో సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేసుకొని, అనుమతి పొందాలని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఓ ప్రకటనలో తెలిపారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసే బాణసంచా దుకాణాలలో వ్యాపారులు నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలని పేర్కొన్నారు. పోలీస్ శాఖ, నగర పాలక శాఖ, అగ్నిమాపక శాఖలు నిర్దేశించిన ప్రదేశంలో మాత్రమే అనుమతితో దుకాణాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ధరఖాస్తుతో పాటు ఏఈ-5 ఫామ్, సెల్ఫ్ అఫిడవిట్, చలానా రిసీప్ట్, ఆధార్ కార్డ్, ఫోటో జతపరచి ఏసీపీ కార్యాలయంలో అందజేయాలి. అనుమతి లేకుండా బాణసంచా నిల్వ చేసినా, తయారు చేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.


# దుర్గామాత చల్లని దీవెనలు అందరిపై ఉండాలి

**సీనియర్ జర్నలిస్టు లక్కాకుల రమేష్ కుమార్**

**పతాంజలి యోగ సెంటర్ ప్రాంగణంలో దుర్గామాత రెండవ రోజు పూజ కార్యక్రమాలు**

**షాద్ నగర్, సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్) :** భక్తులపై దుర్గమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా పుష్కలంగా ఉంటాయని ఆ తల్లి కరుణ కటాక్షాలతో లోకం సుభిక్షంగా ఉంటుందని షాద్ నగర్ సీనియర్ జర్నలిస్టు సూర్య టౌన్ రిపోర్టర్ లక్కాకుల రమేష్ కుమార్ అన్నారు. పట్టణంలోని మల్లికార్జున కాలనీ లో పతాంజలి యోగ సెంటర్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన దుర్గామాత ఉత్సవాలలో రెండవ రోజు పూజ హెూమం కార్యక్రమాల్లో లక్కాకుల రమేష్ కుమార్ భారతీయ దంపతులు అదే విధంగా ఇరువెంటి నవీన్ కుమార్ దంపతులు తదితరులు పాల్గొన్నారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జర్నలిస్టు లక్కాకుల రమేష్ కుమార్ మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గంలో సకాలంలో వానలు కురిసి పంటలు బాగా పండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. సమాజంలో అందరూ చల్లగా ఉండాలని అందరూ ఆరోగ్యలతో యోగక్షేమంగా ఉండాలని కోరారు. యోగ పతాంజలి సెంటర్ ప్రాంగణంలో జరుగుతున్న ఈ కార్యక్రమాలు ఎంతో ఆధ్యాత్మిక చింతనతో ఏర్పాటు చేయడం పట్ల నిర్వాహకులను తదితరులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో స్థానిక జర్నలిస్టులు, కాలనీ వాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు భవానీ యూత్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ కప్చీర్ వద్ద అన్నప్రసాద వితరణ



**యాదాద్రి సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్) :** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని దొరవారి ఇంటి ముందు కప్చీర్ వద్ద భవాని యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భవాని దుర్గామాత ఉత్సవాల్లో భాగంగా నేడు(తేదీ: 24-09-2025 బుధవారం రోజున మధ్యాహ్నం 12 గంటల 35 నిమిషాలకు)అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్కరు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని భవానీ యూత్ సభ్యులు కోరుతున్నామనీ తెలిపారు.

# దుర్గమాత పూజలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**యాదాద్రి సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్) :**యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలో శ్రీ దుర్గామాత అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య-బీర్ల ఫౌండేషన్ చైర్పరసన్ బీర్ల అనిత ఐలయ్య దంపతులు కుటుంబ సమేతంగా పూజలో పాల్గొనడం జరిగింది.

# మంతపురి వాసికి తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు



**యాదాద్రి సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్) :**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మంతపురి గ్రామానికి చెందిన బండారి ప్రసాద్ ముదిరాజ్ కానిస్టేబుల్ గా ఉద్యోగం చేస్తూనే తనలాగ నిరుపేద కుటుంబం నుండి స్టేట్, సెంట్రల్ పోలీస్ ఉద్యోగాలకు చదివే ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులకు సైనిక గ్రూప్(టిజీ%ฉ%ఏపీ)వాట్సాప్ మాధ్యమం ద్వారా 8000 మందికి ప్రోత్సాహాన్ని,ఉచిత బుక్స్,షూస్, ట్రైనింగ్ వంటివి ఇస్తూ 175 మందికి ఉద్యోగాలు వచ్చేలా చేస్తున్నందుకుగాను వారి సేవలను గుర్తించి తెలంగాణ ప్రభుత్వంచే గుర్తింపు పొందిన తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటును కల్పించారు. ఈ అవార్డును యువజన,క్రీడలు, మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్ చేతుల మీదుగా సైనిక గ్రూప్ ఫౌండర్ బండారి ప్రసాద్ ముదిరాజ్ తీసుకోవడం జరిగింది.

# మహిళలకు నెలకు రూ.2,500.. ఎప్పుడంటే?



**యాదాద్రి సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్) :**మహిళలకు నెలకు రూ.2,500.. ఎప్పుడంటే? తెలంగాణలో మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం అందించే 'మహా లక్ష్మి పథకం' ప్రారంభం అయ్యే అవకాశాలు ఎక్కువగా కనిపిన్నా యి. సర్పంచ్ ఎన్నికలకు ముందే ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ పథకంలో భాగంగా 18 ఏళ్లు నిండిన,55 ఏళ్ల లోపు,పింఛను పొందని తెల్ల రేషన్ కార్డు కలిగిన మహిళలకు ఏటా రూ.30,000 అందుతాయి. రాష్ట్రంలో త్వరలో సర్పంచ్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ ఎన్నికలకు ముందే ఈ పథకాన్ని అమలు చేసి ప్రజల విశ్వాసాన్ని పొందాలని చూస్తున్నట్లు సమాచారం.

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న ఆలేరు తాజామాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత

**యాదాద్రి సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్) :**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ తాజామాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మంగళవారం రోజున ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించినారు. మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి,మాజీ జెడ్పీ చైర్మన్ తుల ఉమ, తదితరులు పాల్గొన్నారు.



# తగ్గించిన జీఎస్టీ ప్రకారం కిరాణా షాపుల్లో వస్తువుల ధరలు తగ్గించాలి

**• ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్)రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ డిమాండ్**




**యాదాద్రి సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్) :**2017 నుండి ప్రజల సొమ్మును జీఎస్టీ పేరుతో దోచుకున్న కేంద్ర ప్రభుత్వం ఇటీవల జీఎస్టీలో మార్పులు చేసింది,సెప్టెంబర్ 22, 2025 నుండి అమలులోకి తెచ్చిన నూతన జీఎస్టీ విధానం ప్రకారం, కిరాణా దుకాణాల్లో నిత్యావసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ డిమాండ్ చేశారు. ఆలేరు న్యూడెమోక్రసీ కార్యాలయంలో ప్రగతిశీల యువజన సంఘం జనరల్ బాడీ సమావేశం జరిగింది. సమావేశంలో కుమార్ మాట్లాడుతూ గత 8ఏళ్లుగా ప్రజలపై జీఎస్టీ పేరుతో ఆర్థిక భారం మోపి,జనాల శ్రమను దోచుకున్న కేంద్ర ప్రభుత్వం,గత వారం జీఎస్టీలో కొన్ని మార్పులు తీసుకువచ్చిందని, బీజేపీ వాళ్ళు తీసుకువచ్చిన జీఎస్టీ విధానం వాళ్లే తగ్గించి ఇవాళ ప్రజలకు ఏదో మేలు చేసాం అని ప్రచారాలు నిర్వహిస్తున్నారని, ఇవాళ ప్రజలకు మేలు చేసాం అని చెప్పడం అంటే ఈ 8ఏళ్లుగా ప్రజలను దోచుకున్నామని చెప్పడమే అని, దానికి ముందుగా ప్రజలకు క్షమాపణ చెప్పాలని అన్నారు. మరోవైపు 18శాతం, 12శాతం ఉన్న వస్తువులను 5శాతానికి, 5శాతం ఉన్న వాటిని సున్నా శాతానికి జీఎస్టీ తగ్గించినట్టుగా కేంద్రం ప్రకటించిందని,ఇన్నాళ్లు దోపిడీకి గురైన ప్రజలకు ఈ కొత్త జీఎస్టీ రేట్ల వల్ల కొంత ఆర్థికంగా మేలు జరుగుతుందని భావిస్తే, వ్యాపారులు మాత్రం ఆ ప్రయోజనాన్ని వినియోగదారులకు చేరవేయడం లేదని ఆయన ఆరోపించారు. పన్నులను తగ్గించడం ప్రజలకు ఉపయోగపడే విషయం అయినా, వ్యాపారులు అందుకు అనుగుణంగా ధరలు తగ్గించడం లేదనీ, ఇంకా పాత రేట్లకే వస్తువులను అమ్ముతున్నారని, దసరా పండుగ కూడా వస్తున్నందున ప్రజలు పెద్ద ఎత్తున కిరాణా వస్తువులు కొనే అవకాశం ఉందని, వ్యాపారులు రేట్లు తగ్గించకపోవడం వల్ల ప్రజలంతా నష్టపోయే ప్రమాదం ఉందని, ఈ ధరల తగ్గింపు వల్ల సాధారణ మరియు మధ్యతరగతి,పేద ప్రజలకు గణనీయమైన ఆర్థిక ఉపశమనం లభిస్తుందని, కాబట్టి వ్యాపారులు నిబంధనలకు కట్టుబడి ధరలను తగ్గించి సహకరించాలని బేజాడి కుమార్ విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో, పి.వై.ఎల్. తరపున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మరుజొడు సిద్దేశ్వర్, కార్యదర్శి సాదుల శ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు ఎలగందుల సిద్దులు ,చెకిలంవెంకటేష్, సహాయ కార్యదర్శి వడ్లకొండ నాగరాజు, చిరబోయిన బాలకృష్ణ, జిల్లా నాయకులు కుండే బీరయ్య, చెకిలం కుమారస్వామి,దడిగే కృష్ణ, ఆకుల కృష్ణ, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# బాలా త్రిపుర సుందరి దేవిగా పూజలు అందుకున్న చిన్నారు





**యాదాద్రి సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్) :**యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని అంగడి బజార్లో గాదెనబోయిన హేమలత, నాగరాజు దంపతుల ఇంటిలో బాలాదేవి పూజను మంగళవారం అత్యంత భక్తి, శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. నవదుర్గలకు ప్రతీకగా 9 మంది చిన్నారులను ఒక దగ్గర కూర్చోబెట్టి నూతన వస్త్రాలు అందజేశారు. కాళ్లకు పసుపు,నుదుట తిలకం దిద్ది అనంతరం వారికి ఇష్టమైన స్వీట్లను,తినుబండారాలను,ఆట వస్తువులను,అలంకరణ సామాగ్రిని,నోట్ బుక్స్ ను బహుమతులుగా అందజేసి వారిని ఆనందింప చేశారు. అమ్మలు మీకు సంతోషమేనా...? అని ప్రశ్నించి... మాకు సంతోషమే అని చిన్నారులతో నవ్వుతూ సమాధానం చెప్పించారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రెండవ రోజైన మంగళవారం ఈ బాలాదేవి పూజ జరుగుతుందని పండితులు చెప్పిన విధంగా తాము తమ ఇంట్లో చిన్నారులను అమ్మవార్లుగా భావించి పూజలు చేశామని చెప్పారు. ఈ పూజ చేసిన వారికి సకల శుభాలు కలుగుతాయని వేద పండితులు తెలిపారని వారు పేర్కొన్నారు. 2 సంవత్సరాల వయస్సు నుండి 10 సంవత్సరాల వయస్సు ఉన్న ఆడపిల్లలందరికీ ఈ పూజ చేయవచ్చని అన్నారు. రెండు సంవత్సరాలు ఉన్న ఆడపిల్లకు పూజ చేస్తే కుమారి పూజ అని,3 సంవత్సరాల ఆడపిల్లకు పూజ చేస్తే త్రిమూర్తి పూజ అని,4 సంవత్సరాల ఆడపిల్లలకు పూజ చేస్తే కళ్యాణి పూజ అని,5 సంవత్సరాల ఆడపిల్లలకు పూజ చేస్తే రోహిణి పూజ అని,6 సంవత్సరాల ఆడపిలకు పూజ చేస్తే కాళికా పూజా అని,7 సంవత్సరాల ఆడపిల్లలకు పూజ చేస్తే చండికా పూజ అని,8 సంవత్సరాల ఆడపిల్లకు పూజ చేస్తే శాంభవి పూజ అని,9 సంవత్సరాల ఆడపిల్లకు పూజ చేస్తే దుర్గాపూజ అని,10 సంవత్సరాలు వయసు ఉన్న ఆడపిల్లకు పూజ చేస్తే సుభద్ర పూజ అని పండితులు తమకు వివరించినట్లు తెలిపారు. ఇటువంటి పూజా కార్యక్రమాలతో ఆడ పిల్లలంటే సమాజంలో చిన్న చూపు తగ్గి ప్రజల్లో భక్తి భావం పెంపొందడానికి ఈ బాలాదేవి పూజ ఎంతగానో దోహదపడుతుందని తాము భావిస్తున్నామని అన్నారు. ఆడపిల్లలు ఉన్న తల్లిదండ్రులు ఈ పూజ చేసి చిన్నారుల సంతోషానికి కారణం కావాలని అన్నారు. ప్రజలందరూ సుఖ, సంతోషాలతో వర్ధిల్లాలని, అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని హేమలత, నాగరాజులు ఆకాంక్షించారు. భవాని చిన్నారులు (నవ దుర్గలు)గాదెనబోయిన సాయి నక్షత్ర,ఎడ్ల అద్వీక ఆనందిని,ఎడ్ల అర్జున్ శర్వరి, బంధారపు చరిష్మా,పురుగుల వినూత్న,పురుగుల యెషిక, అవిశెట్టి శ్రీ నిత్య,కొప్పుల ఉదయశ్రీ,కన్నె భాను శ్రీ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఉచిత న్యాయ సలహాలపై అవగాహన

**కలిపించిన ప్యారా లీగల్ వాలంటిర్ కానుగంటి శ్రీశైలం**



**యాదాద్రి సెప్టెంబర్ 23 (పిసిడబ్ల్యూ న్యూస్) :**యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో మంగళవారం రోజున హాజరైన రైతులకు ఉచిత న్యాయ సలహాలు ఇవ్వడం జరిగింది. ఒక రైతు నాకు ఫీజులు చెల్లించే స్థోమతా లేదు అలాంటప్పుడు కోర్ట్ల కేసు వాదించడానికి ఎలాంటి ఫ్రీ సర్వీసు ఉన్నాయా అడిగాడు అవును ఆంధ్ర తెలంగాణ రాష్ట్రంలో లీగల్ సర్వీస్ అథారిటీ ద్వారా మీరు ఉచిత న్యాయ సహాయము పొందవచ్చునని ప్యారా లీగల్ వాలంటిర్ కానగంటి శ్రీశైలం తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.